



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 41 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం



**అస్సాం :** దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో జరిగిన రైలు ప్రమాద ఘటన మరువకముందే.. తాజాగా గురువారం అస్సాంలో మరో రైలు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం జరిగింది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తాలా నుంచి ముంబైకి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి. అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3.55 గంటలకు **మిగతా 2లో..**

## శివాజీ ప్రతిష్టనే తగ్గిస్తారా ?



### మహాయుతిపై కాంగ్రెస్ విమర్శలు..!

**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ఇదే క్రమంలో ఏ చిన్న అవకాశం దొరికినా ప్రత్యర్థిని టార్గెట్ చేసేందుకు అధికార మహాయుతితో పాటు విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్రీయులకు ఆరాధ్యుడైన ఛత్రపతి శివాజీ ప్రతిష్టను తగ్గించే ప్రయత్నం **మిగతా 2లో..**

## ఎన్డీయే కన్వీనర్‌గా చంద్రబాబు ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏపీ వైపు చూస్తోంది. ఏపీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అతి ముఖ్య మద్దతుదారులుగా ఉన్నారు. ఈ ఇద్దరి పార్టీల నుంచి మొత్తం 18 ఎంపీ సీట్లు కేంద్రంలోని ఎన్డీయే ప్రాణప్రదంగా మారాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబుకు పవన్ కి ఎన్డీయేలో ఎంతో ప్రాధాన్యత లభిస్తోంది. ఇదిలా ఉంటే హర్యానా ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి చంద్రబాబు పవన్ లకు ఆహ్వానం అందింది. దాంతో ఈ ఇద్దరూ ప్రత్యేక విమానంలో బయలుదేరి చండీఘర్ చేరుకున్నారు. ఈ **మిగతా 2లో..**



## ఏపీలో దీపావళి నుంచి ఉచిత గ్యాస్

**అమరావతి, నిఘాటుడే :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వరుసగా నెరవేర్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే పెరిగిన పింఛన్లను అందిస్తుండగా దీపావళి నుంచి మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించబోతున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు అతి త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఒక్కో సిలిండర్ ధర రూ.850గా ఉంది. మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంవల్ల ఏడాదికి రూ.2550 లబ్ధి వినియోగదారులకు చేకూరనుంది.

**తెల్ల రేషన్ కార్డు ప్రాతిపదికా?**

ఈ పథకానికి అర్హులెవరనేది ప్రభుత్వం ప్రకటించబోతోంది. నిన్న జరిగిన కేబినెట్ భేటీలో ఈ విషయంపై చర్చ జరిగింది. తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటే ఏపీలో 1.47 కోట్లమంది కార్డుదారులు ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకాన్ని ఎలా అమలు చేస్తున్నారనే విషయంపై అధికారులు నివేదిక రూపొందించారు. మంత్రుల కమిటీ కూడా దీనిపై కొన్ని సిఫార్సులు చేసింది. మార్గదర్శకాలు విడుదల చేయాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ **మిగతా 2లో..**

## మంగళగిరి పోలీసులకు సజ్జల షాకులు

### టీడీపీ సర్కార్‌కు వార్నింగ్..!



**మంగళగిరి, నిఘాటుడే :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో మంగళగిరి పోలీసులు ఇచ్చిన నోటీసులకు స్పందనగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం మూడున్నర తర్వాత మంగళగిరి రూరల్ పీఎస్ కు లాయర్ పొన్నవోలు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితో కలిసి వచ్చారు. అయితే సజ్జలను మాత్రమే లోపలికి అనుమతించారు. దాదాపు గంట సేపు విచారణ తర్వాత సజ్జలతో పాటు విచారణాధికారి బయటికి వచ్చారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి 120వ ముద్దయిగా ఉన్నారని, ఆయన సెల్ ఫోన్ స్వాధీనం చేయమని అడిగినట్లు మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాస్ **మిగతా 2లో..**

## ఎంజీఆర్‌పై పవన్ మరో ట్వీట్



**అమరావతి, నిఘాటుడే :** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్)ను ఉద్దేశించి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నడీఎంకే పార్టీని స్థాపించిన రోజు కావడంతో ఆ పార్టీకి తాజాగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా.. ఎంజీఆర్, మాజీ సీఎం జయలలితలను ప్రశంసిచారు. తనకు ఎంజీఆర్ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని పవన్ వ్యాఖ్యానించారు. ఆయన ఆశయా లను.. తర్వాత తరం నాయకురాలిగా **మిగతా 2లో..**

## బోరుగడ్డ అనిల్ అరెస్ట్ ?



**గుంటూరు, నిఘాటుడే :** గత ప్రభుత్వ హయాంలో అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ ఒకరు! రాజకీయ ప్రత్యర్థులు ఎవరైనా జగన్ ని ఒక్కమాట అంటే.. అంతెత్తున విరుచుకుపడుతూ.. చంద్రబాబు, పవన్, లోకేష్ లపై అత్యంత నీచమైన భాషలో దూసిస్తూ.. టీవీ డిబేట్లలోనూ బూతులు మాట్లాడేవాడు అనిల్! గుంటూరు టౌన్ కు చెందిన బోరుగడ్డ అనిల్.. కేంద్రమంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలే అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణీ అయ్యాడు. జగన్ ను “అన్నా” అంటూ అంబోధిస్తూ వైసీపీతో అంటకాగుతూ.. ఆ ఐదేళ్లు రెచ్చిపోయాడు.. విచ్చలవిడిగా దారుణాలకు పాల్పడ్డాడు! తాజాగా అరెస్ట్ అయ్యాడు! అవును... గత ప్రభుత్వ హయాంలో టీడీపీ జనాన్ని హడలగొట్టిన బోరుగడ్డ అనిల్ ను పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేశారు! 2021లో కర్లపూడి బాబూప్రకాష్ ను రూ.50 లక్షలు **మిగతా 2లో..**

## జమిలికి జగన్ జై



**అమరావతి, నిఘాటుడే :**

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. జమిలి ఎన్నికలకు జై కొట్టారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ఎదుర్కొ నేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. తాజాగా పార్టీ సీనియర్ నాయకులతో భేటీ అయిన జగన్.. భవిష్యత్తు కార్యాచరణపై వారితో చర్చించారు. త్వరలో నే ఎన్నికలు రానున్నాయని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. పార్టీ నాయకులు, కార్యకర్తలు రెడీగా ఉండాలని **మిగతా 2లో..**

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాం



4



## జిల్లా పంచాయతి అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం

### జిల్లా కలక్టరేట్ లో సంతాప సభ

### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పంచాయతి అధికారి బి.శ్రీనివాసరావు ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపివొ శ్రీనివాస రావు మృతికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, ఇతర జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది నివాళులు అర్పించారు. అంతకు ముందు డెల్టా హాస్పిటల్ కి వెళ్ళిన కలెక్టర్ ప్రశాంతి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కలక్టరేట్ లో నిర్వహించిన సంతాప సభలో కలెక్టర్ పి ప్రశాంతి తన సందేశంలో ఎంతో సౌమ్యుడు మంచితనం కలిగిన వ్యక్తిగా శ్రీనివాస రావు తగిన గుర్తింపు కలిగి ఉన్నారన్నారు. నిబద్ధత, అధికారిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం, ఉన్నతాధికారులు ఆదేశాలను అనుసరించి పనులు చేపట్టేందుకు ఎప్పుడూ ముందు ఉండే శ్రీనివాస్ **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు

జరిగిన ఈ రైలు ప్రమదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. పవర్ కార్, ఇంజిన్ తోపాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయని తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈ రైలు ప్రమాద ఘటనతో లుమ్‌డింగ్ – బాదర్‌పూర్ సింగిల్ లైన్ హిల్ సెక్షన్ లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు రైలు అధికారులు తెలిపారు. ఇటీవల వరుసగా రైలు ప్రమాదాలు చోటు చేసుకోవడం పట్ల ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, పలు రైలు మార్గాల్లో కొందరు దుండగులు రైలు పట్టాలపై పెద్ద బండ రాళ్లు, ఇనుపరాడ్లు, సిలిండర్లు పెట్టి పెను ప్రమాదాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తుండటం గమనార్హం. ఈ ఘటనలపై కేంద్రం, రైల్వే శాఖ సీరియస్‌గా తీసుకున్నాయి. కొన్ని ఘటనల్లో నిందితులను అరెస్ట్ చేశాయి. మరోవైపు, ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లపై కొందరు దుండగులు తరచూ రాళ్ల దాడులకు పాల్పడుతుండటం గమనార్హం.

## శివాజీ ప్రతిష్టనే తగ్గిస్తారా ?

చేస్తున్నారంటూ అధికార మహాయుతి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ల ఇన్ ఛార్జ్ కూడా అయిన జైరాం రమేశ్.. అధికార మహాయుతి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ తాజాగా విమర్శలు చేశారు. సింధు దుర్గ్ లోని రాజ్ కోట్ కోటలో నిర్మిస్తున్న 35 అడుగుల శివాజీ విగ్రహం నిర్మాణంలో అక్రమాలకు పాల్పడటం ద్వారా మహాయుతి సర్కార్ ఆయన ప్రతిష్టను దిగజారుస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. ప్రధాని మోడీ ప్రారంభించిన ఏడాది లోపే ఈ విగ్రహం కూలిపోయింది. ఈ విషయాన్ని జైరాం రమేశ్ గుర్తుచేశారు. మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వంతో పాటు ఢిల్లీలో ఉన్న దాన్ని నడుపుతున్న కేంద్ర ప్రభుత్వం కూడా శివాజీ ప్రతిష్టను దిగజారుస్తున్నాయని జైరాం రమేశ్ తాజాగా ట్వీట్ చేశారు. ఏడేళ్ల క్రితం సాధారణంగా జన్మించని ప్రధాని ఈ విగ్రహానికి శంఖుస్థాపన చేశారని, చివరికి దాని విషయంలోనూ కల్లబొల్లి కబుర్లే చెప్పారని ఆయన విమర్శలు గుప్పించారు. శివాజీతో ప్రధానిని పోల్చడం ద్వారా బీజేపీ నేతలు ఆయన ప్రతిష్టను తగ్గిస్తున్నారని జైరాం మండిపడ్డారు.

## చంద్రబాబు ?

ప్రమాణంలో ఈ ఇద్దరు నేతలు ఆకర్షణగా నిలిచారు ఇక ఈ సమావేశం తరువాత ఎన్డీయే పక్షాలతో కలసి కీలకమైన సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో చంద్రబాబు పవన్ మిత్ర పక్షాలుగా పాల్గొంటారు. ఈ ఇద్దరితో పాటు ఇతర ఎన్డీయే పక్షాలు కూడా పాలు పంచుకుంటాయి. ఈ సందర్భంగా జమిలి ఎన్నికలు దేశంలో నిర్వహించడమే అజెండాగా చేసుకుంటారని తెలుస్తోంది. జమిలి ఎన్నికలకు బీజేపీ గట్టి పట్టుదలగా ఉంది. దాని మీదనే సీరియస్ గా చర్చిస్తారు అని అంటున్నారు. మూడో విడత కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే పాలన గురించి ప్రధాని మిత్రపక్షాలకు వివరిస్తారని అంటున్నారు. అంతే కాదు జమిలి ఎన్నికల ఆవశ్యకత గురించి కూడా ఈ సమావేశంలో వివరించి మిత్రుల నుంచి ఆమోదం తీసుకుంటారని తెలుస్తోంది. అంతే కాదు మరో ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఈ సమావేశాలోనే ఎన్డీయే కన్వీనర్ గా కీలకమైన పదవిని చంద్రబాబుకు ఇస్తారు అని అంటున్నారు. చాలా కాలంగా ఇది ప్రచారంలో ఉన్నా ఈసారి ఇది జరిగి తీరుతుందని అంటున్నారు. చంద్రబాబు విషయానికి వస్తే గాయనకు ఈ పదవి కొత్త కాదు గతంలో వాజ్ పేయి టైం లో ఆయన ఈ పదవిని చేపట్టారు. ఇపుడు మరోసారి బాబు ఎన్డీయే పక్షాన జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషిసారు అని అంటున్నారు. ఈ మేరకు బాబుని పూర్తిగా విశ్వాసంలోకి తీసుకుని ఆయనకు ఎండీయే కన్వీనర్ కిరీటం తొడగాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారని టాక్. దీంతో చంద్రబాబు ద్వారా జమిలి ఎన్నికల్తో పాటు బీజేపీ అజెండాని స్మూత్ గా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నెరవేర్చుకునే ప్రయత్నం ఒకటి జరుగుతుందని అంటున్నారు. ఇక చండీఘర్ వెళ్ళిన చంద్రబాబుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పక్క సీటు ఇచ్చి మరీ గౌరవించారు. మరో వైపు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అలాగే కేంద్రంలో కీలక మంత్రిగా ఉన్న నితిన్ గడ్కరీ ఇంకో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ బాబుతో అప్యాయంగా మాట్లాడం జరిగింది. ఇక బాబుని రిసీవ్ చేసుకోవడమే చాలా గొప్పగా జరిగింది. మొత్తానికి బీజేపీ పెద్దలు తమకు చంద్రబాబు కొండంత అండ అని భావిస్తున్నారు. అందుకే బాబుకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు అని అంటున్నారు. బాబు సైతం కేంద్ర బీజేపీ పెద్దల వద్ద తన పెద్దరికం నిలబెట్టుకుంటూ జాతీయ రాజకీయాల్లో తగిన విధంగా తన పాత్రను నిర్వహిస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద ఎన్డీయే సమావేశంలో టీడీపీ అధినాయకుడు చంద్రబాబే హైలెట్ గా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు.

## ఉచిత గ్యాస్

ఆమోదించిన తర్వాత వీటిని ప్రకటించబోతున్నారు.

**ప్రతి మహిళ ఈకేవైసీ చేయించుకోవాలి :** ఈ పథకాన్ని పొందేందుకు గ్యాస్ సిలిండర్ కనెక్షన్ తన పేరుమీద ఉన్న ప్రతి మహిళ సంబంధిత డీలరు దగ్గరకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలి. ఈ కేవైసీ చేయించుకోవడంలో తాత్సారం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఆధారు కార్డు నెంబరు ఇచ్చి వేలిముద్రలు వేస్తే రెండు నిముషాల్లో ఈకేవైసీ అయిపోతుంది. కేబినెట్ భేటీలో మంత్రివర్గం పలు విషయాలను చర్చించింది. రహదారులు భవనాలశాఖ ఆధ్వర్యంలోని రహదారులపై గుంతలను పూడ్చడానికి రూ.600 కోట్లు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైతే మరో రూ.300 కోట్లు విడుదల చేస్తానన్నారు. ప్రజలు తమ సొంత అవసరాలకు ఇసుక తెచ్చుకోవచ్చని, దీనికి ఎవరైనా ప్రజాప్రతినిధులు అడ్డుపడినా, మద్యం విషయంలో అడ్డుపడినా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## సజ్జల షాకులు

తెలిపారు. అయితే సజ్జల అందుకు నిరాకరించారన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడిలో సజ్జల పాత్రపై ప్రశ్నించినా విచారణకు సహకరించలేదని తెలిపారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నా సజ్జల మాత్రం తాను ఊర్లో లేనని చెప్తున్నారన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులు హైకోర్టు, సుప్రీం కోర్టు రక్షణ తీసుకున్నారు కాబట్టి దర్యాప్తులో పురోగతి సరిగా లేదని మంగళగిరి సీఐ తెలిపారు. అరెస్టు చేస్తేనే తమకు ఈ కేసులో క్లారిటీ వస్తుందన్నారు. సజ్జలను మొత్తం 38 ప్రశ్నలు అడిగామని, అన్నిటికీ సమాధానం తెలీదు ,గుర్తు లేదు,అని చెప్పినట్లు వెల్లడిచారు. ముద్దాయిలు సహరించకుండా కోర్టులను ఆశ్రయించడంతో ఈ కేసును సీఐడీ కి అప్పగిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు టీడీపీ ఆఫీస్ పై దాడి కేసులో వైసీపీ నేతల్ని పోలీసులు వేధిస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం, పరిపాలన గురించి వదిలి వేశారన్నారు. కేవలం వైసీపీ వారిని వేదించటం పనిగా పెట్టుకున్నారన్నారు. వైసీపీ నేతలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తనను కూడా ఇవాళ విచారణకు పిలిచారని సజ్జల తెలిపారు. రోజూ నిందితుల సంఖ్య పెంచుతున్నారని, ఘటన జరిగిన రోజు అసలు తాను ఇక్కడ లేనన్నారు. టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనతో తనకు సంబంధం లేదన్నారు. చాలా దూరంలో వేరే కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆ వివరాలను ఇవాళ విచారణ అదికారులకు ఇచ్చానని తెలిపారు. దర్యాప్తు పేరిట జరుగుతున్నదంతా ఫార్స్ అని, టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన తప్పుడు సంస్కృతికి బదులు కూడా ఇలాగే ఉంటుందని హెచ్చరించారు.

## పవన్ మరో ట్వీట్

జయలలిత కొనసాగించారని తెలిపారు. పేదలకు, అభాగ్యులకు ఎంజీఆర్ చేసిన సేవ మహెూన్నతమని పేర్కొన్నారు. వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేశారని తెలిపారు. ఎంజీఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్లుగా ముందుకు తీసుకువెళ్లారని పవన్ పేర్కొన్నారు. తమిళనాడును దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తనకు ఎంజీఆర్ ఆదర్శమని.. ప్రజలు, పాలన పట్ల ఎంజీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధిని చూసి తాను ఎంతో నేర్చుకున్నానని.. స్ఫూర్తి పొందానని పవన్ తెలిపారు. ప్రస్తుతం అన్నాడీఎంకే అధినేతగా ఉన్న పళని స్వామి.. కూడా పార్టీని అదేవిధంగా ముందుకు తీసుకువెళ్లాలని పవన్ సూచించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నాడీఎంకే నాయకులకు పవన్ శుభా కాంక్షలు తెలిపారు. ఇదిలావుంటే.. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీనెయ్యి కలిపారన్న ఆరోపణల నేపథ్యంలో పవన్ తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయన తమిళనాడు పాలిటిక్స్‌పై తొలిసారి రియాక్ట్ అయ్యారు. ఆ సమయంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్‌ను ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. ఇక, అప్పటి నుంచి తమిళనాడులోని ప్రతిపక్షం అన్నాడీఎంకే గురించి.. పవన్ కళ్యాణ్ తరచుగా స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆపార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. అయితే.. చిత్రం ఏంటంటే.. కేంద్రంలోని బీజేపీకి మిత్ర పక్షంగా అన్నాడీఎంకే ఉండడం గమనార్హం. ఆ బీజేపీకి పవన్ కళ్యాణ్ మిత్రపక్షంగా ఉండడం తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు.. అన్నాడీఎంకేను మోస్తున్న విధానం వంటివి చర్చకు వస్తున్నాయి.

## బోరుగడ్డ అనిల్ అరెస్ట్ ?

ఇవ్వాలంటూ బెదిరించిన కేసులో తాజాగా పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. అతడిని నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో... ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు నల్లపాడు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్, లోకేష్ సహా వారి కుటుంబ సభ్యుల్ని అసభ్యపదజాలంతో దూషించిన వ్యక్తికి రాచమర్యాదలు చేయడం ఏమిటంటూ పోలీసులను ప్రశ్నించారు. ఇతనిపై గుంటూరుతో పాటు గతంలో అనంతపురంలోనూ ఓ కేసు నమోదైంది. తన అనుచరులతో కలిసి ఉద్దేశ్యపూర్వకంగా వెళ్లి దాడి చేయడం...వంటి కేసుల్లో అనిల్ నిందితుడిగా ఉన్నాడని చెబుతున్నారు. గుంటూరులో అర్ధరాత్రి సమయాల్లో ఇతడు స్థానికులకు నరకం చూపించాడని చెబుతున్నారు. ఇక నాడు ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నేతలపై సభ్య సమాజం తలదించుకునేలా సోషల్ మీడియా లోనూ, టీవీ డిబేట్లలోనూ ఇష్టానుసారంగా దూషణలు చేశాడు. జగన్ కు వ్యతిరేకంగా ఎవరి మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకుపడేవాడు. ఒకానొక దశలో జగన్ ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ కూడా బెదిరించిన పరిస్థితి! ఇక చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపైనా తీవ్ర పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశాడు బోరుగడ్డ అనిల్. ఈ క్రమంలోనే... జగన్ ఆదేశిస్తే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను చంపుతానని గతంలో బహిరంగంగా ప్రకటించాడు కూడా. ఈ రేంజ్ లో చెలరేగిపోయిన అనిల్... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం కనిపించకుండా పోయాడు! ఈ క్రమంలో వేరే రాష్ట్రాలకు వెళ్లి తల దాచుకున్నాడని అంటున్నారు. అయితే రెండు రోజుల క్రితం గుంటూరు వచ్చినట్లు తెలుసుకున్న పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు!

## జగన్ జై

దిశానిర్దేశం చేశారు. వన్ నేషన్-వన్ ఎలక్షన్%-%కు కేంద్ర ప్రభుత్వం రెడీ అయింది. మనం కూడా దానికి సిద్ధమే. ఈ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. మనం రెడీగా ఉండాలి. ఆదిశగా అందరూ ఆలోచన చేయాలి. పార్టీని బలోపేతం చేయడంతోపాటు.. దేశంలోనే నెంబర్ 1 పార్టీగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. పార్టీలో నేతలు సమన్వయంతో ముందుకు సాగాలి. కీచులాటలు వద్దు. కష్టపడేవారికి ప్రాధాన్యం ఉంటుంది. ప్రమోషన్లు కూడా ఉంటాయి అని జగన్ తేల్చి చెప్పారు. ఇక, పార్టీలు మారే సంగతి ప్రస్తావన వచ్చినప్పుడు.. ఎవరి ఇష్టం వారిది. ఇది ప్రజల కోసం పనిచేసే పార్టీ. దీనిలో ఉన్నవారంతా ప్రజల మనుషులు. మనం ప్రజలకోసమే ఉన్నాం. వారి సమస్యలు పట్టించు కునేందుకు మీరు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజల మధ్య ఉండాలి. వారికి మద్దతుగా వ్యవహరించాలి అని జగన్ తెలిపారు. త్వరలోనే పార్టీలో నియామకాలు ఉంటాయని.. కష్టపడుతున్నవారికి తగిన విధంగా గుర్తింపు ఉంటుందని జగన్ వ్యాఖ్యానించారు. కాగా.. ఈ సారి కూడా సోషల్ ఇంజనీరింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ఫలితం చూసిన తర్వాత.. చాలా మంది సోషల్ ఇంజనీరింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. కానీ, మనం చేసింది తప్పుకాదు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాం. భవిష్యత్తులోనూ అందరికీ అవకాశాలు ఉంటాయి అనిజగన్ పేర్కొన్నారు. కాగా, ఈ సమావేశానికి పిలిచిన వారిలో కొందరు డుమ్మా కొట్టడం గమనార్హం.

## ఎంతో బాధాకరం

మృతి వారి కుటుంబానికి, జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. శ్రీనివాసరావు ఈ ఏడాది సెప్టెంబరు 30 వ తేదీన తూర్పుగోదావరి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. గతంలో విశాఖపట్నం సమగ్ర శిక్ష, ఎడిషనల్ కోఆర్డినేటర్ గా పని చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాకు బదలీపై రావడం జరిగిందన్నారు.తొలుత 1999 వ సంవత్సరంలో ముమ్మిడివరంలో ఎంపి డిఓ గా ప్రభుత్వ సర్వీస్ లో జాయిన్ అవ్వడం జరిగిందనీ తెలిపారు.తదుపరి పెద్దాపురం ఎంపిడిఓ గా, విశాఖపట్నంలో జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ గా, డిప్యూటీ సీఈఓ గా, డ్వామా పి.డి గా విశాఖపట్నంలో విధులు నిర్వహించి ఆయా పదవులకి వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీనివాసరావు అని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు మాట్లాడుతూ, నిన్న రాత్రి గుండె పోటుతో డెల్టా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం డి పివో మృతి చెందారన్నారు. కలెక్టరు, జాయింట్ కలెక్టర్, తాను, ఇతర అధికారులు హాస్పిటల్ కి వెళ్ళి నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా సహకార అధికారి ఆర్. శ్రీరాములు నాయుడు, సిపివో ఎల్. అప్పలకొండ పలువురు జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు తమ సంతాపాన్ని వ్యక్తం చేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు.

# మందు బాబులకు షాక్ !

# మద్యం ధరల పెంపు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మందు బాబులకు షాక్ తగలనుంది. మద్యం ధరలు పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. మద్యం ఆదాయం పెంచుకునేందుకు కసరత్తు జరుగుతోంది. మద్యం ధరలు పెంచాలని కొంత కాలంగా బ్రూవరీలు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తున్నాయి. దాదాపుగా 15 శాతం వరకు ధరలు పెరగటం ఖాయమని సమాచారం. దీంతో బీర్ల ధరలు సైతం పెరగనున్నాయి. ఈ మేరకు వినియోగ దారుల పైన భారం పడేలా ప్రభుత్వం అధికారిక నిర్ణయానికి సిద్దం అవుతున్నట్లు సమాచారం.

**అమ్మకాలు ఆదాయం :** రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన బీర్ల ఉత్పత్తి కేంద్రాల (బ్రూవరీల)కు ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను 10-15శాతం మేర పెంచాలని.. తద్వారా మద్యం ధరలు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ఏటా 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి జరుగుతోంది. 12 బీర్లు ఉండే ఒక కేసుకు బేవరేజెస్ కార్పొరేషన్ లైట్ బీర్లకు రూ.289, స్ట్రాంగ్ బీర్లకు రూ.313 చెల్లిస్తున్నది.

**తాజా ప్రతిపాదనలు :** మద్యం దుకాణాలు ఒక్కో కేసు రూ.1,800 చొప్పున అమ్ముకుంటున్నాయి. తయారీ కేంద్రాల వద్ద సుమారు రూ.24కి లభించే ఒక బీరు.. వినియోగదారులకు వచ్చేసరికి రూ.150 అవుతుంది. అయితే, బ్రూవరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల పైన అధికారులు కసరత్తు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించినట్లు తెలుస్తోంది. అయితే, గతంలోనూ ఇదే రకమైన ప్రచారం జరగ్గా, నాడు ప్రభుత్వం ఖండించింది. కానీ, ఇప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెరిగేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని పైన ప్రభుత్వం అధికారికంగా తమ నిర్ణయం వెల్లడించాల్సి ఉంది.

# తెలంగాణ బీజేపీ

# 'లక్ష్యం' మిస్ అయిందా

## నేతలపై అధిష్టానం ఆగ్రహం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** బీజేపీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ సారి పలు ప్రయోగాలతో అధికారాన్ని దక్కించుకోలేకపోయిన కమలం పార్టీ.. వచ్చే 2028 ఎన్నికల్లో అయినా గెలిచి రాష్ట్రంలో కాషాయం జెండా ఎగురవేయాలని ఉవ్విల్లూరుతోంది. అదే టార్గెట్‌తో ముందుకెళ్తోంది. అయితే.. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిచేయడంలో రాష్ట్ర నేతలు విఫలం అవుతుండంతో అధిష్టానం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రత్యేక ఫోకస్ చేసిన బీజేపీ అధిష్టానం ఇక్కడ సభ్యత్వ నమోదును చాలెంజ్‌గా తీసుకుంది. ఇందుకోసం తెలంగాణ నేతలకు 50 లక్షల సభ్యత్వాలు చేయించాలని టార్గెట్ పెట్టింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు గెలుపొందడం.. పార్లమెంటు ఎన్నికల్లోనూ 8 మంది ఎంపీలు గెలుపొందడంతో ఆ పార్టీకి ఊపు తెచ్చింది. అంతేకాకుండా దాదాపు 37 లక్షల పైచిలుకు ఓట్లు సాధించింది. దాంతో 50 లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్‌ను విధించింది. కానీ.. పార్లమెంట్ ఎన్నికల తరువాత అనుకున్న స్థాయిలో రాష్ట్రంలో బీజేపీ యాక్టివిటీ కనిపించడం లేదు. ఎన్నికల వేళ వచ్చిన ఊపు ఇప్పుడు కొంచెం కూడా ప్రజల్లో కనిపించడం లేదు. దాంతో హైకమాండ్ ఇచ్చిన లక్ష్యాన్ని రాష్ట్ర నాయకత్వం చేరుకోలేకపోతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొదట్లో అందరూ ముందుపడి హుషారుగానే మెంబర్ షిప్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఆ తరువాత తరువాత నాయకుల నుంచి సపోర్టు పెద్దగా లభించలేదు. అందులోనూ పార్టీలో గ్రూపుల రాజకీయాలు ఉండడంతో లక్ష్యం కాస్త మరింత వెనక్కి నెట్టివేయబడింది. సీనియర్ నేతలు కూడా సభ్యత్వ నమోదును సీరియస్‌గా తీసుకోవడం లేదన్న అపవాదు కూడా ఉంది. అందుకే కింది స్థాయి లీడర్లు సైతం పట్టించుకోవడం లేదని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో సెప్టెంబర్ 8 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. ఇందుకోసం రాష్ట్రనాయకత్వం అన్ని జిల్లాలకు ప్రభారీలను నియమించింది. వారిలో కొంత మంది ప్రభారీలు సభ్యత్వ నమోదును పట్టించుకోవడం లేదనే టాక్ ఉంది. పట్టించుకున్నా కొన్నిచోట్ల కేడర్ వారి మాట వినడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందుకే.. 50 లక్షల లక్ష్యం ఉంటే.. ఇప్పటికి కేవలం 20 లక్షలు మాత్రమే పూర్తి చేశారు. గడువు పొడగించినప్పటికీ సగం టార్గెట్ కూడా పూర్తికాలేదు.



## రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు

రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం సాగిస్తున్న కోసూరి రాజారావు అనే వ్యక్తిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్

ఎమ్మెల్యే సూచనల మేరకు కఠిన చర్యలకు దిగిన అవనిగడ్డ పోలీసులు

రేషన్ బియ్యం కొన్నా, తరలించినా చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

చల్లపల్లిలో సింగిల్ నెంబర్ జూదం అడ్డుకుంటామంటున్న చల్లపల్లి పోలీసులు

ఇప్పటికే పెద్ద ఎత్తున నిర్వాహకులు, బుక్కర్లపై బైండోవర్లు నమోదు

నెంబర్లాట జూదాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కృతనిశ్చయంతో పని చేస్తున్న చల్లపల్లి పోలీసులు



## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి

**కసింకోట, విశ్వంవాయిస్ న్యూస్** కసింకోట వద్ద జాతీయ రహదారిపై సరోజినీ విల్లా ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కసింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు అందించిన వివరంగా ఉన్నాయి. అనకాపల్లి నుంచి ఎలమంచిలి వైపుకు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని దారిలో కసింకోట వద్ద వెనకనుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో నక్కపల్లి మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన కురం దాస్ ప్రతాప్ (30), అదే గ్రామానికి చెందిన బర్నికుల రాజేష్ (25) బైక్ పైనుంచి కింద పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఇద్దరు స్నేహితులు. వృత్తిరీత్యా వీరిద్దరూ కార్ డ్రైవర్లు గా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.

# ఎడిటర్ వాయిస్

EDITORIAL

## రాజ్యం క్రూరత్వం

మానవ హక్కుల కార్యకర్త, విద్యా వేత్త ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా (57) మృతి అత్యంత బాధా కరం. 90 శాతం అంగవైకల్యంతో బాధ పడుతున్న ఆయన ఎటువంటి నేరం చేయకుండానే అత్యంత క్రూరమైన అండాసెల్‌లో దాదాపు దశాబ్దం పాటు అన్యాయంగా జైలులో మగ్గారు. బొంబాయి హైకోర్టు తీర్పుతో నిర్దోషిగా విడుదలైనా జైలులో క్షీణించిన ఆరోగ్యం ఏడు నెలలకే ఆయనను బలి తీసుకుంది. ఆయన మరణం కేంద్రంలోని నిరంకుశ మోడీ ప్రభుత్వ క్రూరత్వానికి ఒక తిరుగులేని దృష్టాంతం. ఏళ్ల తరబడి జైలులో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేయడం, కోర్టులు పదే పదే బెయిలు నిరాకరించడం, అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టిన ఆయనకు సకాలంలో చికిత్స అందించేందుకు జైలు అధికారులు నిరా కరిం చడమే దీనికంతటికీ కారణం. కాబట్టి ఆయ నది సహజ మరణం అనేదానికన్నా వ్యవస్థీకృత హత్య అనడమే సముచితం. ప్రశ్నించే గొంతుల్ని అణచివేయడమే ధ్యేయంగా పెట్టుకుని కాషాయ సర్కారు తీసుకొచ్చిన అత్యంత దారుణమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) కింద 2014లో సాయి బాబాను అరెస్టు చేసింది. బ్రిటీష్ కాలం నాటి కాలాపానీ, మాండాలే జైళ్లను తలపించే ఆధునిక నరకకూపం అండా సెల్‌లో కరడుగట్టిన తీవ్రవాదుల పట్ల వ్యవ హరించినట్లుగా సాయి బాబా పట్ల వ్యవ హరించారు. తన కన్నతల్లి కేన్సర్‌తో చావు బతుకుల మధ్య ఉన్నా



చివరికి కన్నుమూసినా అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకుసైతం పెరోల్ ఇవ్వలేదు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## సీఎం చంద్రబాబు సహా 9 మంది హై-రిస్క్ వీఐపీల భద్రత సీఆర్‌పీఎఫ్‌కి అప్పగింత

**ఎన్ఎస్‌జీ కమాండోలను ఉపసంహరించాలని కేంద్రం నిర్ణయం**

**వీఐపీల భద్రత కోసం సీఆర్‌పీఎఫ్ 7వ బెటాలియన్‌కు హోంశాఖ ఆమోదం**

**నెలలోగా హై-రిస్క్ వీఐపీల భద్రత బాధ్యతలను చేపట్టనున్న సీఆర్‌పీఎఫ్**



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** దేశవ్యాప్తంగా 9 మంది 'హై రిస్క్' వీఐపీల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. వీరి భద్రత నుంచి ఎన్ఎస్‌జీ కమాండోలను పూర్తిగా ఉపసంహరించుకొని, ఆ బాధ్యతలను సీఆర్‌పీఎఫ్‌కు అప్పగించేందుకు సిద్ధమైంది. వచ్చే నెలలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన కొత్త బెటాలియన్‌ను సీఆర్‌పీఎఫ్‌కు కేటాయిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఇటీవలే పార్లమెంటు భద్రతా విధుల నుంచి ఉపసంహరించిన వీఐపీ భద్రతా విభాగాన్ని సీఆర్‌పీఎఫ్ 7వ బెటాలియన్‌గా కేటాయించింది. కల్పిస్తున్న వీఐపీలు 9 మంది ఉన్నారు. ఈ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్, బీజేపీ సీనియర్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి గులాం నబీ ఆజాద్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ఉన్నారు. వీరందరి భద్రతను ఇకపై సీఆర్‌పీఎఫ్ చూసుకోనుంది. సీఎం చంద్రబాబు భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసుల బృందం ఇటీవల ఢిల్లీకి వెళ్లిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా రెండు బలగాల మధ్య భద్రతా విధుల బదిలీ ప్రక్రియ ఒక నెల లోపు పూర్తవుతుందని కేంద్ర హోంశాఖ వర్గాలు భావిస్తున్నాయి. వీఐపీల భద్రతా విధుల నుంచి ఎన్ఎస్‌జీని ఉపసంహరిస్తే దాదాపు 450 మంది 'బ్లాక్ క్యాట్' కమాండోలు కేంద్రానికి అందుబాటులో ఉంటారు. ఎన్ఎస్‌జీని కేవలం ఉగ్రవాద నిరోధానికి మాత్రమే వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## చెన్నై, బెంగళూరు వరదలు హైడ్రాకు పాఠాలు !




చెన్నై, బెంగళూరుల్లో ఓ మాదిరి తుపాన్ కారణంగా ఏర్పడిన పరిస్థితులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బెంగళూరు మొత్తం స్తంభించిపోగా.. చెన్నై వాసులు అయితే తమ కార్లు వాహనాలను కాపాడుకునేందుకు చాలా ప్రయత్నాలు చేశారు. చెన్నైలోని అన్నిఫ్లైవర్లు పార్కింగ్ లాట్లుగా మారిపోయాయి. నీటిలో మునిగిపోతే లక్షల్లో నష్టం వస్తుంది. గతంలో వచ్చిన వరదలతో వారికి జరిగిన నష్టానికి ఇంకా ఈఎంఐలు కట్టుకుంటూనే ఉంటారు. అందుకే ఈ సారి జాగ్రత్త పడ్డారు. చెన్నై, బెంగళూరుకు ఓ మాదిరి వర్షాలతోనే ఇంత వరద రావడానికి కారణం డ్రైనేజీ వ్యవస్థ.. చెరువులు వంటివి నాశనం కావడమే. చెన్నైలో మెట్రో నిర్మాణం పేరుతో కాలువల్ని కుంచించేశారు. ఫలితంగా చెన్నై ఇబ్బంది పడుతోంది. బెంగళూరులో చెరువుల్ని కూడా ఆక్రమించేశారు. పొల్యూషన్ తో నింపేశారు. అక్కడా ఇబ్బంది పడుతుంది. హైదారాబాద్ లో ఆ మాదిరి వర్షాలు వస్తే అదే పరిస్థితి వస్తుంది. నాలుగేళ్ల కిందట రెండు గంటల జడివానతో సగం హైదరాబాద్‌లో విధ్వంసం జరిగింది. ఈ పరిస్థితి రాబోయే రోజుల్లో మరింత భయంకరంగా ఉంటుంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. చెరువుల్ని ఆక్రమణదారుల చెర నుంచి విడిపించడంతో పాటు నీరంతా మూసి నది ద్వారా బయటకు పోయేలా ప్రక్షాళన ప్రారంభించారు. కానీ వాటికి అనేక సమస్యలు, సవాళ్లు ఎదురొస్తున్నాయి. వాటిని అనుకున్నట్లుగా పూర్తి చేస్తేనే వరదలు వచ్చినా నీరు నిలువని ఎకోసిస్టమ్ ఏర్పాటవుతుంది. లేకపోతే హైదరాబాదీలు కూడా వరదల వచ్చినప్పుడు కార్లను, బైకుల్ని ఎక్కడో పార్క్ చేసుకుని తాము బిక్కు బిక్కుమంటూ గడపాల్సి రావొచ్చు

## విమానాలకు బాంబు బెదిరింపులు.. మైనర్ అరెస్ట్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** విమానాలకు బాంబు బెదిరింపు ఘటనలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ కేసులను సంబంధిత ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపారు. మూడు విమానాలకు ఈ విధమైన బెదిరింపులకు పాల్పడిన ఓ మైనర్‌ను ముంబయి పోలీసులు అరెస్టు చేశారని కేంద్ర మంత్రి తెలిపారు. విమానయాన కార్యకలాపాలు సురక్షితంగా సాగేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

## సుప్రీంకోర్టులో కొత్త న్యాయదేవత విగ్రహం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** సుప్రీంకోర్టులో కొత్త న్యాయదేవత విగ్రహాన్నినేడు ఏర్పాటు చేశారు. సీజేఐ చంద్రచూడ్ ఆదేశాల మేరకు పాతవిగ్రహానికి పలుమార్పులు చేస్తూ న్యాయమూర్తుల లైబ్రరీలో దీనిని ఆవిష్కరించారు. న్యాయ దేవత విగ్రహంలో అంతకుముందు కళ్లకు గంతలు, రెండు చేతుల్లో భాగంగా.. కుడిచేతిలో త్రాసు, ఎడమచేతిలో ఖడ్గం ఉండేవి. అయితే నూతన విగ్రహంలో కళ్లకు గంతలు తొలగించారు. అలాగే లెఫ్ట్ హ్యాండ్ ఖడ్గానికి బదులుగా రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచారు.

## సల్మాన్ ఖాన్ హత్యకు కుట్ర నిందితుడి అరెస్ట్



**ముంబై :** ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ను హత్య చేసేందుకు కుట్ర పన్నిన కేసులో నిందితుడిని నవీ ముంబై పోలీసులు పట్టుకున్నారు. హర్యానాలోని పానిపట్లో నిందితుడు సుఖాను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతడిని నవీ ముంబైకి తీసుకువస్తున్నామని, ఇవాళ కోర్టులో హాజరుపరుస్తామని పేర్కొన్నారు.

# అధికార పార్టీ అండదండలతో అక్రమ గ్రావెల్ వ్యవహారం

**కలవచర్ల గ్రామంలో రెండు నెలలుగా అక్రమ గ్రావెల్ తరలింపు...**

**అర్ధరాత్రి మట్టి తరలిస్తున్న లారీలను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా...**

**అక్రమ మైనింగ్ పై పోలీసు,రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు..**

**ప్రొక్లెయిన్ తో పాటు లారీలను పోలీసులకు అప్పగింత..**

**రాజానగరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం..**

**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దోచుకోవడం పంచుకోవడం అనే నినాదంతో పాలన సాగింపు..**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా...**







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్** రాజానగరం నియోజకవర్గం కలవచర్ల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి అక్రమ గ్రావెల్ తరలింపు ను మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అడ్డుకున్నారు.. కలవచర్ల గ్రామంలో పోలవరం సాయిల్ బ్యాంకుకు సంబంధించిన గ్రావెల్ ను లారీల్లో తరలిస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీ కన్నుసన్నల్లో ఈ అక్రమ దందా జరుగుతోందని జక్కంపూడి రాజా ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు జక్కంపూడి గణేష్ ను వెంటబెట్టుకుని అర్ధరాత్రి సంఘటన స్థలానికి చేరుకుని,అధికారులు ఘటన స్థలికి వచ్చేంతవరకు రాజా అక్కడే ఉన్నారు. వెంటనే అక్రమ మైనింగ్ పై పోలీస్ రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రొక్లెయిన్ తో పాటు లారీలను మీడియా సమక్షంలో పోలీసు లకు పట్టించారు. ఈ సందర్భంగా మీడియాతో జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలు కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల లో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు తమ వాగ్దానాలు గురించి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం దొరికిన మేర దోచు కోవడం అనే ఎంజెండాతో పని చేస్తున్నారని నేడు రాష్ట్రవ్యాప్తంగా అదే పరిస్థితి కొనసాగు తుందని జక్కంపూడి రాజా విమర్శించారు. ప్రత్యేకించి రాజానగరం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడుగా ఎన్నికైన వ్యక్తి, నియో జకవర్గ బాగోగులును గాలికి వదిలేశారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో వందల కోట్ల రూపాయలతో మంజూరయిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా అంగుళమైనా ముందుకు తీసుకు వెళ్ళలేదని జక్కంపూడి రాజా అన్నారు. అందుకు నిదర్శనంగా సీతానగరం రోడ్డు,ఎన్.డి.బి పనులలను పరిశీలిస్తే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. కాంట్రాక్టర్ల తో కమిషన్ల ఒప్పందం కుదరక పోవడం వలన వాటి పనులు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు. రాజానగరం నియోజకవర్గంలో 215 కోట్ల రూపాయలతో వాటర్ గ్రిడ్ పథకం సుమారు 100 కోట్ల రూపాయలతో రివర్స్ పంపింగ్ స్కీం వైసిపి ప్రభుత్వంలో తీసుకురావడం జరిగిందని వాటిని కూడా గాలికి వదిలేసారని జక్కంపూడి రాజా విమర్శించారు. రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో సుమారు 100 ఎకరాలలో గొప్ప ఆలోచనతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇండస్ట్రియల్ ఎస్టేట్ మంజూరు చేయించి,వాటికి మౌలిక వసతుల కల్పన కోసం మరో 22 కోట్ల రూపాయలను మంజూరయ్యా యని,ఆనాటి పారిశ్రామిక శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ చేతుల శంకుస్థాపన కూడా చేసుకోవడం జరిగిందని అయన గుర్తుచేస్తూ,వాటికి సంబంధించి పురోగతి ఏమైందని ఆయన ప్రశ్నించారు... అభివృద్ధి పనులు జరగక పోయినా,రాజానగరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు అనేవి విచ్చలవిడిగా తాండవం చేస్తున్నాయని జక్కంపూడి ఎద్దేవా చేసారు. ఒక ప్రక్క కాటవరంలోని వర్షాకాలంలో అత్య వసర పరిస్థితుల కోసం నిల్వ ఉంచిన లక్షల టన్నుల ఇసుకను రాత్రికి రాత్రే దోచేయడం జరిగిందని, అదేవిధంగా నియోజకవర్గానికి సంబంధించి వివిధ శాఖల అధికారుల దగ్గర లక్షల రూపాయలంచాలు తీసుకుని ఇక్కడ పోస్టింగులు ఇస్తున్నారని జక్కంపూడి రాజా ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి మంచి చేయాలనే ఆలోచన లేదని,కేవలం ఏ విధంగా దోచుకోవాలి,ఏ విధంగా సంపదను పంచుకోవాలి అనే లక్ష్యం తోనే పరిపాలన సాగిస్తున్నారని జక్కంపూడి రాజా ఎద్దేవా చేసారు. నియోజకవర్గంలో అనేక చోట్ల చెరువులోను,అలాగే ఎక్కడ దొరికితే అక్కడ మట్టిని విచ్చలవిడిగా త్రవ్వి దోచుకుంటున్నారని జక్కంపూడి రాజా ఆరోపించారు. ముఖ్యంగా కలవచర్ల గ్రామం పోలవరం స్పాయిల్ బ్యాంక్ దగ్గర గత రెండు నెలల నుండి వందలాది లారీలతో విచ్చల విడిగా దోచుకుంటున్న గ్రావెల్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని,వాటికి సంబంధించిన వాహనాలను సంబంధిత అధికారులకు అప్పజెప్పామని ఆయన తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ అక్రమ గ్రావెల్ తరలింపు పై జిల్లా కలెక్టర్,మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలోప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం కూడా చేపడతామని జక్కంపూడి రాజా హెచ్చరించారు. రెండు నెలలుగా జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని విజిలెన్స్ అధికా రులకు, పోలవరం ప్రాజెక్ట్ అధికారులకు, అలాగే పోలవరం ప్రాజెక్టు అనేది కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న కనుక వాటికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ అధికారులకు కూడా ఫిర్యాదులు అందజేస్తామని జక్కంపూడి రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి గణేష్,అడబాల చిన్నబాబు,ప్రగాడ చక్రి దాట్ల రఘు,యర్ని ప్రసాద్,సుంకర శ్రీను కలవచర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి విడుదల రజనీకి బిగిస్తున్న ఉచ్చు



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్**

చిలకలూరిపేట లోని శారద హైస్కూల్లో నాడు నేడు పనుల కింద 40 లక్షల రూపాయలు నిధులను కొట్టేసిన మాజీ మంత్రి విడుదల రజిని. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. నాడు నేడు పనుల్లో జరిగిన ఈ అవినీతి వ్యవహారంలో విడదల రజనీపై నారా లోకేష్‌కు ఫిర్యాదు చేసిన స్కూలు ప్రిన్సిపల్, సిబ్బంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ అక్టోబర్/18/2024




www.viswamvoice.com

### గ్రామాల అభివృద్ధి
## పల్లె పండగ యొక్క లక్ష్యం

**ఎటపాక మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు**



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు ఎటపాక మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పల్లె పండగ యొక్క లక్ష్యమని , పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి శ్రీకారం చుట్టబోతుందని , లక్ష్మీపురం పంచాయతీలో 2024 - 2025 సంవత్సరానికి గాను సుమారు 75 లక్షలు వ్యయంతో లక్ష్మీపురం పంచాయతీలో పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మొల సతీష్, సర్పంచ్ సరోజినీ, సెక్రెటరీ కిరణ్ నాయుడు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ దాసు, లక్ష్మి, టిడిపి నాయకులు వాసంశెట్టి రామకృష్ణ, రైతులు, గ్రామస్తులు బూర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో క్యాన్సర్ అవగాహనా సదస్సు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ లోని 200 మంది వాలంటీర్లు క్యాన్సర్ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో డెల్టా హాస్పిటల్స్ కి చెందిన డాక్టర్ సుమంత్ మండవ ఎం ఎస్.ఎం.సి.హెచ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ ,మరియు గుమ్మల శివప్రసాద్ డి.జి.ఎం.తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ సుమంత్ క్యాన్సర్ లక్షణాలను,దానిని నిరోధించే మార్గాలను,ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో ఎదుర్కొనే కొన్ని విషయాలను స్ఫూర్తివంతంగా తెలియజేశారు. దీనికి ఎట్టి పరిస్థితుల్లో భయపడాల్సిన అవసరం లేదని ఎందరో సినిమా నటీనటులు కూడా దీనిని జయించారని ఉదాహరణకు మనిషా కొయిరాలా సోనాలి బింద్రే గౌతమి వంటి అందరూ ఈ క్యాన్సర్ నుండి బయటపడ్డారని దీనికి కావలసింది అంతా నమ్మకం ధైర్యం మాత్రమేనని ఆదిత్య డా.బి హెచ్.వి. రమాదేవి తన వాలంటీర్లకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కె.మహేశ్వరి, పోలుకొండ సాయి, ఎన్.ఎస్.ఎస్ జి. వినయ్,అభి, సూర్య ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.నిర్విరామంగా అన్ని సాహిత్య ,సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు ,డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి తదితర ప్రోగ్రాం ఆఫీసర్లను ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్,ఎస్.కె.ఎన్.రెహమాన్ , రామకృష్ణ చంద్రశేఖర్లు అభినందించారు.

### ప్రజల జీవితాల్లో
## వెలుగులు నింపుతాం

**మీ సమస్య ఏదైనా మేము పరిష్కరిస్తాం.. ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం : ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతోందని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక తుమ్మలావ సాయి బాబా ఆలయం వద్ద 35, 36, 37, 38, 39, 40 డివిజన్లకు సంబంధించి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు అశేషంగా హాజరై తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందచేశారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ కార్డు, ప్రభుత్వ ఇంటి స్థలం తదితర సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఓపిగ్గా వింటూ అర్జీలు స్వీకరించి ఆయా శాఖల అధికారులకు ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల్లో కొన్నింటిని ఇక్కడనే పరిష్కరించడం జరుగుతుందని, మరి కొన్నింటిని ఆయా శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ప్రధానంగా ఎక్కువమంది ప్రజలు పెన్షన్లు కొరకు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ నూతన పెన్షన్లు ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్ దారులను అనర్హులుగా గుర్తించడంతో పాటు అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్ అందించలేదన్నారు. అదేవిధంగా ప్రజలు రేషన్ కార్డు కొరకు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వం అందించే ఏ పథకానికి లబ్ధిదారులుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అర్హత ఉండదన్నారు. గత ప్రభుత్వంలో అర్హులైన వారికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయక పోవడంతో అమ్మఒడి, హౌసింగ్ వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అందలేదని చెప్పారు. ప్రజల వద్దకే పాలన దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి ఆయా ప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాల అమలు చేయడంలో ప్రజాభీష్టం మేరకే పరిష్క రించే విధంగా చర్యలు చేపట్టి ఆదిశగా ప్రభుత్వం ప్రజా దర్బార్ వేదిక ద్వారా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా దర్బారులో ఇచ్చిన అర్జీల తోపాటు ఈ కార్యక్రమానికి రానివారు ఎవరైనా ఉంటే వారి సమస్యలను వారి పరిధిలోని సచివాలయంలో అందజేయాలని వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా ప్రజలు పెన్షన్లు, రేషన్ కార్డ్, ఇళ్ల స్థలాల గురించి అడుగుతున్నారని వారి అర్హతను బట్టి అందించే క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు,రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, స్థానిక నాయకులు బుడ్డిగ రాధా,యాళ్ల ప్రదీప్,ఉప్పులూరి జానకి రామయ్య, కరగాని వేణు, తంగెళ్ళ బాబీ, ఉర్లాంకల లోకేష్,బుడ్డిగ రవి, స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అధికార పార్టీ అండదండలతో
## అక్రమ గ్రావెల్ వ్యవహారం



**కలవచర్ల గ్రామంలో రెండు నెలలుగా అక్రమ గ్రావెల్ తరలింపు...**
**అర్ధరాత్రి మట్టి తరలిస్తున్న లారీలను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా...**
**అక్రమ మైనింగ్ పై పోలీసు,రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు..**
**ప్రొక్లెయిన్ తో పాటు లారీలను పోలీసులకు అప్పగింత..**
**రాజానగరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి,అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం..**



**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం కలవచర్ల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి అక్రమ గ్రావెల్ తరలింపును మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అడ్డుకున్నారు.. కలవచర్ల గ్రామంలో పోలవరం సాయిల్ బ్యాంకుకు సంబంధించిన గ్రావెల్ ను లారీల్లో తరలిస్తున్నారని పేర్కొన్నారు.అధికార పార్టీ కన్నుసన్నల్లో ఈ అక్రమ దందా జరుగుతోందని జక్కంపూడి రాజా ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు జక్కంపూడి గణేష్ ను వెంటబెట్టుకుని అర్ధరాత్రి సంఘటన స్థలానికి చేరుకుని,అధికారులు ఘటన స్థలికి వచ్చేంతవరకు రాజా అక్కడే ఉన్నారు. వెంటనే అక్రమ మైనింగ్ పై పోలీస్ రెవెన్యూ,మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రొక్లెయిన్ తో పాటు లారీలను మీడియా సమక్షంలో పోలీసు లకు పట్టించారు. ఈ సందర్భంగా మీడియాతో జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలు కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల లో హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు తమ వాగ్దానాలు గురించి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం దొరికిన మేర దోచు కోవడం అనే ఎంజెండాతో పని చేస్తున్నారని నేడు రాష్ట్రవ్యాప్తంగా అదే పరిస్థితి కొనసాగు తుందని జక్కంపూడి రాజా విమర్శించారు. ప్రత్యేకించి రాజానగరం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడుగా ఎన్నికైన వ్యక్తి, నియో జకవర్గ బాగోగులును గాలికి వదిలేశారని విమర్శించారు.గత వైసిపి ప్రభుత్వంలో వందల కోట్ల రూపాయలతో మంజూరయిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా అంగుళమైనా ముందుకు తీసుకు వెళ్ళలేదని జక్కంపూడి రాజా అన్నారు.అందుకు నిదర్శనంగా సీతానగరం రోడ్డు,ఎన్.డి.బి పనులలను పరిశీలిస్తే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. కాంట్రాక్టర్ల తో కమిషన్ల ఒప్పందం కుదరక పోవడం వలన వాటి పనులు నిలిచిపోయాయని ఆయన ఆరోపించారు. రాజానగరం నియోజకవర్గంలో 215 కోట్ల రూపాయలతో వాటర్ గ్రిడ్ పథకం సుమారు 100 కోట్ల రూపాయలతో రివర్స్ పంపింగ్ స్కీం వైసిపి ప్రభుత్వంలో తీసుకురావడం జరిగిందని వాటిని కూడా గాలికి వదిలేసారని జక్కంపూడి రాజా విమర్శించారు. రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో సుమారు 100 ఎకరాలలో గొప్ప ఆలోచనతో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇండస్ట్రియల్ ఎస్టేట్ మంజూరు చేయించి,వాటికి మౌలిక వసతుల కల్పన కోసం మరో 22 కోట్ల రూపాయ లను మంజూరయ్యా యని,ఆనాటి పారిశ్రామిక శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ చేతుల శంకుస్థాపన కూడా చేసుకోవడం జరిగిందని అయన గుర్తుచేస్తూ,వాటికి సంబంధించి పురోగతి ఏమైందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనులు జరగక పోయినా,రాజానగరం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు అనేవి విచ్చలవిడిగా తాండవం చేస్తున్నాయని జక్కంపూడి ఎద్దేవా చేసారు. ఒక ప్రక్క కాటవరంలోని వర్షాకాలంలో అత్య వసర పరిస్థితుల కోసం నిల్వ ఉంచిన లక్షల టన్నుల ఇసుకను రాత్రికి రాత్రే దోచేయడం జరిగిందని, అదేవిధంగా నియోజకవర్గానికి సంబంధించి వివిధ శాఖల అధికారుల దగ్గర లక్షల రూపాయ లంచాలు తీసుకుని ఇక్కడ పోస్టింగులు ఇస్తున్నారని జక్కంపూడి రాజా ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి మంచి చేయాలనే ఆలోచన లేదని,కేవలం ఏ విధంగా దోచుకోవాలి,ఏ విధంగా సంపదను పంచుకోవాలి అనే లక్ష్యం తోనే పరిపాలన సాగిస్తున్నారని జక్కంపూడి రాజా ఎద్దేవా చేసారు. నియోజకవర్గంలో అనేక చోట్ల చెరువులోను, అలాగే ఎక్కడ దొరికితే అక్కడ మట్టిని విచ్చలవిడిగా త్రవ్వి దోచుకుంటున్నారని జక్కంపూడి రాజా ఆరోపించారు. ముఖ్యంగా కలవచర్ల గ్రామం పోలవరం స్పాయిల్ బ్యాంక్ దగ్గర గత రెండు నెలల నుండి వందలాది లారీలతో విచ్చల విడిగా దోచుకుంటున్న గ్రావెల్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని,వాటికి సంబంధించిన వాహనాలను సంబంధిత అధికారులకు అప్పజెప్పామని ఆయన తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని అన్నారు.ఈ అక్రమ గ్రావెల్ తరలింపు పై జిల్లా కలెక్టర్,మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలోప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం కూడా చేపడతామని జక్కంపూడి రాజా హెచ్చరించారు. రెండు నెలలుగా జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని విజిలెన్స్ అధికా రులకు, పోలవరం ప్రాజెక్ట్ అధికారులకు,అలాగే పోలవరం ప్రాజెక్టు అనేది కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న కనుక వాటికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ అధికారులకు కూడా ఫిర్యాదులు అందజేస్తామని జక్కంపూడి రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి గణేష్,అడబాల చిన్నబాబు,ప్రగాడ చక్రి దాట్ల రఘు,యర్ని ప్రసాద్,సుంకర శ్రీను,కలవచర్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### పల్లె పండుగలో పలు అభివృద్ధి
## కార్యక్రమాలకు శ్రీకారం

**అభివృద్ధి సంక్షేమమే ఎన్డీఏ లక్ష్యం : శాసనసభ్యులు బత్తుల**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. గురువారం రాజానగరం మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జి ఎర్రంపాలెం, సంపత్ నగర్, కొత్త తుంగపాడు తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సంపత్ నగర్ లో సుమారు 32 లక్షల రూపాయలు నిధులతో కొత్త బోరు, పైపులైను నిర్మాణం, సిసి డ్రైన్ నిర్మాణం వంటి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పలు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం పేరుతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వ గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, అయితే ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలకు వెళ్లిన ఎన్డీఏ నాయకులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలుకు పెద్ద ఎత్తైన పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, భాజపా రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, కొల్లం రత్నం, ఎంపీడీవో ఝాన్సీ, పలువురు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి కి నివాళులర్పించిన ఎంపీపీ దొమ్మేటి




**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఏవో ఏ పీ ఎల్ నరసింహం సీనియర్ అసిస్టెంట్ వి వి గిరిబాబు జూనియర్ అసిస్టెంట్ ఎస్ సుబ్రహ్మణ్యం టైపిస్టు కె బల దీప్ సలాది నాగలక్ష్మి, సాయి వైసీపీ నాయకులు మైల ఆనందరావు సూదాబత్తుల రాము వాల్మీకి మహర్షి కి నివాళులర్పించారు.

## అక్షయ సేవా కార్యక్రమాలు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం వేదిరేశ్వరం గ్రామానికి చెందిన యడ్లపల్లి నిఖిల్ కుమార్ అను అబ్బాయికి రోడ్డు ప్రమాదం జరిగింది .వీళ్ళ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000. రూపాయలు. సంస్థ సభ్యులు మిరియాల సుబ్బరాజు .1000. మొత్తం .11000 రూపాయలు వేదిరేశ్వరం వెళ్లి అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతులు మీదగా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమానికి సహకరించిన సంస్థ సభ్యులందరికీ అక్షయ సేవా సంస్థ తరపున ధన్యవాదాలు తెలియచేశారు.



## అమలాపురంలో
## పిచ్చి కుక్కలు స్వైర విహారం

**15 మందికి బాధితులకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసి 15 మందిని పైగా గాయపర్చింది. స్థానిక బస్టాండ్ సమీపంలో ఒక పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది ఒక మహిళను కరవగా తీవ్ర గాయాలయ్యాయి. అలాగే పట్టణంలోని దుడ్డు వారి అగ్రహారం, విత్తనాల వారి కాల్వ ప్రాంతాలతో పాటు ఈ కుక్క స్వైర విహారం చేసి కనిపించిన వారిని కనిపించినట్టుగా దొరికన చోట కరిచింది. దీంతో స్థానిక ఏరియా ఆసుపత్రిలో వీరంతా చికిత్స పొందుతున్నారు. పిచ్చికుక్క దాడితో ప్రజలు బెంబేలెత్తి హడలిపోతున్నారు.

## శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం విలస గ్రామం ప్రకాష్ వారిపాలెంలో బొక్కా వెంకటేశ్వరరావు తనయుడు అబ్బాయి బొక్క హేమంత్‌కు దీపావళికి సంబంధించిన బాంబు చేతిలో పేలడంతో బొటనవేలు తీసివేశారు. మిగిలిన వేళ్ళు డ్యామేజ్ అవ్వడంతో అరిచెయ్యి సర్జరీ చేశారు. విలస గ్రామ పెద్దలు చెల్లుబోయిన శ్రీనివాసరావు దృష్టి తీసుకురావడంతో ముమ్మిడివరం శెట్టిబలిజ సంఘానికి తెలుపుగా ఆయన వెంటనే స్పందించి ముమ్మిడివరం శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ క్రియేట్ చేసి వారి నుంచి 75000 వేల రూపాయలు నగదును సమకూర్చి బొక్కా హేమంత్ 25000/- వేల రూపాయలు ముమ్మిడివరం శెట్టిబలిజ హెల్పింగ్ హాండ్స్ తరుపున సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన శ్రీనివాసరావు, గోవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, ముమ్మిడివరం శెట్టిబలిజ సంఘం తరపున ముమ్మిడివరం కౌన్సిలర్స్ రెడ్డి, శ్రీమన్నారాయణ, వాసంశెట్టి ఫణి కడలి నాగు, కట్ట సత్తిబాబు గంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం.శ్రీ పాఠశాలల్లో ఒలింపియాడ్ పోటీలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 17: ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఘనంగా జిల్లాస్థాయి విద్య వైభవ్ ఒలింపి యాడ్ పోటీలు నిర్వ హించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎం కమల కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో విద్యా వైభవ్ ఒలింపియాడ్ పోటీలను నిర్వహించామ న్నారు జిల్లాలో ఉన్న 26 పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని. పోటీల్లో భాగంగా విద్యా వైభవ్ ఒలింపియాడ్, మంథన్ మండల్, డిజిటల్ క్వెస్ట్, డిస్కవరీ లెర్నింగ్ అండ్ లోకల్ సైట్స్ అంశాలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు పోటీల అనంతరం విజేతలకు బహుమతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.మధుసూదన్ రావు, అమలాపురం ఉప విద్యాశాఖ అధికారి జి. సూర్యప్రకాష్ రావు, సమగ్ర శిక్ష ఏఎంఓ పి.రాంబాబు, సీఎమ్ఓ బివివి సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వి.విజయ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమలకుమారి, సమగ్ర శిక్ష ఏపీసీ ఏ.మధుసూ దన రావులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించేం దుకు



ఈ పోటీలు ఉపకరిస్తా యన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచిం చారు. ప్రోగ్రాం నోడల్ అధికారి పి రాంబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయి పోటీలను నాలుగు కేటగిరీల్లో నిర్వహించామన్నారు. పీఎం శ్రీ 25 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను నిర్వహించామన్నారు. పీఎంశ్రీ పాఠశాలల 25 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల విద్యార్థులను ప్రోగ్రాం నోడల్ అధికారి పి.రాంబాబు ప్రకటించారు. విద్యా వైభవ్ క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో జెడ్పిహెచ్ఎస్ పి.గన్నవరం విద్యార్థి బి.సింధు, ఎల్.అజేయుడు, ద్వితీయ స్థానంలో మండపేట శ్రీ గౌతమి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.దీక్షిత, ఎస్.గీతాశ్రీ, తృతీయ స్థానంలో జెడ్ పి హెచ్ ఎస్ హసన్ బాధ విద్యార్థులు సిహెచ్ ఎన్వి మహేశ్వరి, సిహెచ్.తనుశ్రీ నిలిచారు. మంథన్ మండల్ డిబేట్లో కే.గంగవరం మండలం దంగేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి డిఎం ఎల్ ఎస్ ఎస్ విద్య, అయినవిల్లి మండలం సిరిపల్లి జడ్పీ హెచ్ఎస్ విద్యార్థిని ఎం. సాయి ఆశ్రిత, రామచంద్ర పురం మండలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే.హర్షిణి దుర్గ, డిస్కవర్ అండ్ లోకల్ సైట్స్ ఫోటో ఎగ్జిబిషన్లో రాజోలు మండలం కడలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వి. శ్రీ లక్ష్మి జ్యోతి, అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ఎం.దత్త గోవింద్, మలికిపురం మండలం బట్టేలంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహె చ్.వైష్ణవిలు వరుసగా ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారని అదే విధంగా డిజిటల్ క్వెస్ట్ పోటీల్లో ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.శేష పద్మవైష్ణవి, ఐ.పోల వరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్ కె ఎస్ ఎస్ మీనన్, మండపేట ఎస్ జీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి ని వై.ప్రణీతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచార న్నారు విజేతలకు త్వరలోనే రాష్ట్రస్థాయి పోటీలకు పంపి స్తామన్నారు. అనంతరం నాలుగు కేటగిరీలలో విజేత లకు బహుమ తులను అందజేశారు.ఈ పోటీలకు సమన్వయ కర్తగా ఎంజీ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.కామేశ్వర రావు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుల సంఘం అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మకాయల గణేశ్వర రావు విత్తనాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, పల్లయ్య శర్మ, పిఎస్వి ప్రసాద్, ఎం.వెంకటేశ్వరరావు జిల్లాలోని వివిధ ప్రాం తాల నుంచి పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు..

## అల్లాడి వారి పెళ్లిలో టి.డి.పి. నాయకుల సందడి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం, కెనాల్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ వాస్తవ్యులు అల్లాడ శ్రీరామ వెంకట సత్యనారాయణమూర్తి, సతీమణి వెంకటలక్ష్మి కాంతామణి దంపతుల ఏకైక కుమారుడు చి. రామ వెంకట చరణ్ తేజ వివాహ కార్యక్రమానికి హాజరై వరుడును ఆశీర్వదించిన రాష్ట్ర తెలుగు



దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, అల్లాడ శరత్, పిండి ప్రసాద్, నిమ్మకాయల రాంబాబు, యెనుమల పద్మారాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల రూపురేఖలు మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజాన్ని నేడు కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం పల్లె పండుగ- పంచాయితీ వారోత్సవాలలో భాగంగా సఖినేటిపల్లి మండలం, మోరి, సఖినేటిపల్లి, సఖినేటిపల్లి లంక, రామేశ్వరం గ్రామాలలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్, మాజీ ఎంఎల్సి రుద్రరాజు పద్మరాజు ముఖ్య అథితులుగా హాజరయ్యా రు. ఎంఎల్ఎ మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని గాంధీజీ చెప్పిన విధంగా గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పల్లెపండుగ వారోత్సవాల భాగంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మార్క్ ఫేడ్ డైరక్టర్ గుండుబోగుల పెదకాపు, గెద్దం మహలక్ష్మీ ప్రసాద్, ముప్పర్తి నానీ పలువురు పాల్గోన్నారు.

## వ్యాన్ అదుపు తప్పి డ్రైవర్ మృతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం ఐషర్ వ్యాన్ అదుపుతప్పి మురుగు కాలువలోకి దూసుకు వెళ్లిన సంఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. ముమ్మిడివరం మండలం అనాతవరం వడ్డీ వారి పేటకు చెందిన వీర శ్రీనివాసరావు 39 గురువారం కొబ్బరికాయ లోడును దింపి తిరిగి వస్తుండగా అనాత వరం భీమనపల్లి రోడ్ లో దంగేటి వారి పాలెం సమీపంలోకి వ్యాను అదుపుతప్పి మురుగు కాలువలోకి దూసుకుపోయింది. దీంతో శ్రీనివాసరావు వ్యాన్లో ఇరుక్కుపోయి మృతి చెందాడు. శ్రీనివాసరావుకు భార్య పద్మావతి ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు

**జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 17: మహా ఇతిహాసమైన రామాయణాన్ని వ్యక్తిత్వపరంగా రాముడు సుగుణాలను సీతమ్మ గొప్పదనాన్ని గ్రంథస్థం చేసి మానవాళికి అందించింది మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జన్మదిన వేడుకలను కలెక్టరేట్ నందు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగాలు, కాల ధర్మాలు మారుతున్న జీవనవేగం పెరుగుతున్నప్పటికి నేటికీ వాల్మీకి రామాయణం, ధర్మపారాయణులకు దారి చూపుతూనే ఉందన్నారు. మానవ జీవనానికి ఆదర్శప్రాయుడైన శ్రీరాముడి లోకోత్తర చరిత్రను వాల్మీకి రామాయణం రూపంలో వ్రాసి కవులందరికి మూల కవిగా పేరొందారన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలు, ఆలోచనలు త్రికర్ణశుద్ధిగా ఆచరించడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. శ్రీరాముడు చరిత్ర కావ్యంగా అవిర్భవించిందే వాల్మీకి రామాయణమని, మానవుడి ధార్మిక జీవన విధానం ఎలా ఉండాలో తేల్చి చెప్పిన మహాకవి వాల్మీకి మహర్షి అన్నారు. కవిగా వాల్మీకి భారతీయ సాహిత్యానికి దారి చూపారన్నారు. వాల్మీకి రత్నాకరుడు, ప్రాచేతనుడు, ముని శ్రేష్టుడనే నామాలతో పిలిచేవారని, నారద మహర్షి వల్ల చెడు వ్యసనాల నుండి పరివర్తనం చెందిన వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించారన్నారు. ధర్మం కోసం, ధర్మనిష్టలో జరిగే సంఘర్షణలో మంచి వైపు నిలబడటంకోసం ఆడిన మాట తప్పకుండా ఉండటం కోసం, స్నేహం విలువలు



తెలుసుకోవడం కోసం ప్రతి ఒక్కరు రామాయణాన్ని తప్పని సరిగా చదవాలన్నారు. మహర్షికి సంబందించి కథనాలు నేడు ఎంతో ప్రాచుర్యం పొంది ప్రచారంలో ఉన్నాయన్నారు. గిరిజనులు ప్రతి ఒక్కరూ వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో పయనించాలన్నారు. లోకానికి వెలుగు చూపిన మహనీయుడు వాల్మీకి అన్నారు. వాల్మీకి వారసులు జయంతిని అధికారికంగా జరుపుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావించాలన్నా రు. గిరిజన తెగలలో గుర్తింపు పొందినది వాల్మీకి తెగని, రాముడు ఆచార వ్యవహారాలు పుస్తక రూపంలో రామాయణంగా వాల్మీకి వివరించడంలో సఫలీకృతం అయ్యాడన్నారు. వాల్మీకులే కాదు భారతీయులందరూ వాల్మీకి మహర్షి జయంతిని రామాయణ కథ ఉత్సవాలుగా నిర్వహించుకోవాలన్నారు. రామాయణ కథ ఇప్పటికీ పాత్రః చిరస్మరణీయమేనని వాల్మీకి రచించిన రామాయణం ఒక కావ్యం మాత్రమే కాదని మానవ జీవితానికి ఓ దిక్సూచి అన్నారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాల్మీకి స్పృశించని శాస్త్రం ఏది లేదని రామాయణాన్ని చదివితే అర్థమవుతుందన్నారు. వాల్మీకి దారి దోపిడీలు చేస్తున్న సమయంలో సప్తరుషుల భోధన వల్ల మహర్షిగా మారాడని పురాణగాథ చెబుతోందన్నారు. వాల్మీకి మనిషిని మలిచిన మహర్షిగా నిలిచాడన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం నిత్యజీవన పారాయణమని, ఆధ్యాత్మిక సపదని రామాయణం రచన చేసిన వాల్మీకి మహర్షి దన్యజీవన్నారు. రామాయణ కావ్యాన్ని అనేక మంది రచయితలు వ్రాసినప్పటికి వాల్మీకి రచించని రామాయణం ఒక ప్రామాణిక ఇతిహాస గ్రంథంగా మన్ననలు పొందిందన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టీ వి ప్రసాద్ మాట్లాడుతూ రామాయణం కటుంబ వ్యవస్థ విశిష్టతను చాటి చెబుతోందన్నారు. రామాయణంలో పాత్రలన్నీ నిత్య జీవితంలో ఎక్కడో ఒక చోట దర్శనమిస్తూనే ఉటాయన్నారు. వాల్మీకి ఎటువంటి పెద్ద చదువులు చదవకపోయిన రుషుల జ్ఞానోదయంతో బ్రహ్మదేవుని ఆజ్ఞతో వాల్మీకి రామాయణాన్ని వేలాది శ్లోకాలతో రచించారన్నారు. వాల్మీకులందరూ చదువును ఆయుధంగా ఎంచుకొని రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు ద్వారా ఉన్నతంగా జీవించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వాల్మీకి జయంతోత్సవాల నిర్వహించాలని ఆదేశించిందని, శ్రీరాముని దివ్య చరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికల కవి అన్నారు. రామాయణ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మానవాళి విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ఆదికవి మహర్షి వాల్మీకి జన్మదిన అందరికీ పర్వదినమన్నారు. నేటి సమాజానికి వాల్మీకి బోధనలు మార్గనిర్దేశమన్నారు. రామాయణాన్ని మధుర కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడన్నారు. ధర్మపాలన కోసం రామాయణాన్ని ప్రామాణికంగా తీసుకోవడం జరిగిందన్నారు. వాల్మీకి బోయ కులంలో జన్మించి రామాయణ



రచన ద్వారా ఆదికవిగా పేరు గాంచారన్నారు. రామాయణ సృష్టికర్త వాల్మీకి శ్రీరాముని చరిత్ర తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన మహనీయుడన్నారు. రామాయణం వంటి మహా గ్రంథాన్ని మానవాళికి అందించిన గొప్ప రచయిత అన్నారు. భారత సనాతన ధర్మ వారధిగా, రామాయణ కావ్య రచన సారధిగా, రామరాజ్యమే నేటి పాలనకు ఆదర్శంగా అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. తాళ్ళరేవు చెందిన శీలం శ్రీను వాల్మీకి వేషధారణతో ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ బాలుడిని అభినందించారు. .ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వర రావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, సహాయ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దొర, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్ రాధా కృష్ణ, విజయ్, సాయిరాం జానకి, అనురాధ, కామేశ్వరి కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



### ఐటిడిఏ ఆధ్వర్యంలో
## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఐ టిడి ఏ పిఓ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఒ వాల్మీకి చిత్రపటానికి పూలదండ వేసి అతను రచించిన రామాయణం విశిష్ఠత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధితులకు ఎంపీ గీత పరామర్శ

**యు.కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల కాలంలో మృతి చెందిన పలువురి బాధిత కుటుంబా లను మాజీ ఎంపీ వంగా గీత పరామర్శించారు. కొమరగిరికి చెందిన నరకుర్తి ప్రకాష్, సూర్యనారాయణమ్మ, రాజేశ్వరి, ఉప్పాడకు చెందిన ఎర్రి పిల్లి శివశంకర్, జొన్నలగురుకు చెందిన బర్రె నాగేశ్వరరావులు ఇటీవల కాలంలో మృతి చెందారు. దీంతో గురురవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుల చిత్రపటాలకు ఆమె పూలమాలవేసి నివాళు లర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పర్యటనలో వైసిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కారే శ్రీనివాస్, మెరుగు ఎల్లాజీ, బొందు రాంబాబు, గింజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కవి పోలీస్ ప్రసాద్ నేటి యువతకి ఆదర్శం

### - యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, జీవితాలను పాడు చేసుకో వద్దని కానిస్టేబుల్ కేశబోయినబోయిన ప్రసాద్ పేర్కొన్నారు. ఎటపాక మండ లం గన్నవరంలో గురువారం యువత కు మంచి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. మండలంలోని గౌరీ దేవిపేట వాస్తవ్యులు, కవి, కళాకారు డు ,రంగస్థలం నటుడు, మోటివేషన్ స్పీకర్, ఉత్తమ పోలీసు భద్రాచలం పట్టణ కానిస్టేబుల్గా కొనసాగుతున్న సందర్భంగా మాట్లాడుతూ యువతీ, యువకులు చెడు అలవాట్లకు లోను కావద్దని, మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, ప్రేమ పేరుతో మోసం చేసేవారికి దూరంగా ఉండాలని సూచించారు. అమ్మాయిలను ఈవ్ టీజింగ్ చేయరాదని, లోన్ల యాప్‌లు ద్వారా సైబర్ క్రైమ్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి శిక్షల తో పాటు వారి జీవితం నాశనం అవు తుందన్నారు. యువత ముందస్తు చదువులపై దృష్టి పెట్టి ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. విద్యార్థులు వారి లక్ష్యాలపై దృష్టిసారించాలని స్పష్టం చేశారు. సామాజిక అవగా హన ఉండాలని సామాజిక స్పృహ ఉండాలని, ప్రతి విష యాన్ని అధ్యయ నం చేయాలని, పెద్దలను పిల్లల్ని గురువుల్ని గౌరవించాలని ప్రేరణ కలిగి ఉండాలని విన్నవించారు. కవి పోలీస్ ప్రసాద్ తమ గ్రామంలో పుట్టినం దుకు సంతోషంగా ఉందని, ఆదర్శవం తమైన వ్యక్తి మా గ్రామంలో పుట్టటం అదృష్టంగా భావిస్తున్నా మని యువత హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం యువత పాల్గొన్నారు.

# సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు గ్రంథాలయానికి వితరణ

### - భద్రాచలం స్థానిక జీవన్ హాస్పటల్ యాజమాన్యం వారిచే
### - జిల్లా ఔషధ తనిఖీ అధికారి సిహెచ్ సంపత్ కుమార్‌చేతుల మీదుగా



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని గ్రంథాలయంలో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని లైబ్రేరియన్ జానీ భద్రాద్రి కొత్తగూడెం కెమిస్ట్ అండ్ డగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పరిమి సోమశేఖర్‌కు తెలియ జేయగా స్థానిక జీవన్ హాస్పటల్ ఆధ్వర్యంలో చల్లగుల్ల నాగేశ్వరరావు రెండు సీలింగ్ ఫ్యాన్లు , రెండు స్టడీ కుర్చీలను గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారి సిహెచ్ సంపత్ కుమార్ చేతుల మీదుగా లైబ్రేరియన్ జానీకి గ్రంథాల యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోమశేఖర్ పరిమి, ది భద్రాచలం డివిజన్ కెమిస్ట్ అండ్ డగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు రేపాక కేశవ్ , పట్టణ కెమిస్టు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా వెల్‌నెస్ సెంటర్లు

**కోటనందూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంతో గత వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్ వెల్‌నెస్ సెంటర్ల పేరుతో ఆరోగ్య కేంద్రాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకు అవసరమైన నిధులను వెచ్చించిన ప్రభుత్వం ఆగమేఘాలపై నిర్మాణాలను చేపట్టింది. కొన్ని నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని కేంద్రాలు వివిధ దశల్లో ఉన్నాయి. కొన్ని పూర్తయిన కేంద్రాల్లో ప్రాథమిక వైద్య సేవలందించేందుకు వీలుగా కొంతమంది సిబ్బందిని నియమించింది. ప్రస్తుతం ఆయా కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. మండలంలో 17 పంచాయతీలు ఉన్నాయి.

# ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం ఎర్రంపేట లోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం ఆరోగ్య భారతి సంస్థ ఆధ్వర్యంలో 80 మంది బాలికలుకు నూతన డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఆరోగ్య భారతి కార్యదర్శి డాక్టర్ మురళీ కృష్ణ, ఆవుల సుబ్బారావు, సమరసత సేవా ఫౌండేషన్ పద్మావతి, చింతూరు సేవా భారతి వైద్యులు డాక్టర్ గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు.



### పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆలయంలో
## అఖండ హారతి కార్యక్రమం



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లా, కూనవరం గ్రామంలోని శ్రీ విజయ దుర్గ మాత ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అఖండ హారతి కార్యక్రమం గురువారం రోజున జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు శాఖ వెంకట్రావు భవాని, భవానీలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 8 నుంచి 15 వరకూ ప్రజాపోరు

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** నవంబర్ 8 నుంచి 15 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపోరు కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడలోని సుందరయ్యభవన్ లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న పారిశ్రామిక విధానాలపై కార్మిక సంఘాలతో సమగ్రంగా చర్చించాలని, తర్వాతే తుది రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పారిశ్రామిక విధానం దివాలాకోరు విధానం అని ఎద్దేవా చేశారు. ముందుగా వ్యవసాయ విధానాన్ని పెట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రగతే లక్ష్యం అంటూ ఆరు కొత్త పాలసీలను ప్రకటించిందన్నారు. ఇందులో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిందన్నారు. డిఎస్‌సిపై సంతకం చేశామని చెప్పుకోవడం మినమా నాలుగు నెలలుగా దీని ఊసే ఎత్తలేద న్నారు. డిఎస్‌సి ఎప్పుడు పెడతా రనేదానిపై స్పష్టత కరువైంద న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వం ౕరావు, కాకినాడ జిల్లా సిపిఎం కన్వీనర్ ఎం.రాజశేఖర్, ఇఎస్.శ్రీనివాస్, కరణం ప్రసాదరావు పాల్గొన్నారు.


### ముల్లూరు గ్రామంలో పల్లె పండుగ ..
# పంచాయతీ వారోత్సవాలు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో పల్లె పండుగలో భాగంగా ఈ రోజు ముల్లూరు గ్రామంలో భూమి లేవలింగ్ కోసం భూమి పూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచి బొగ్గా వెంకమ్మ ఎంపీటీసీ అమ్మాజీ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస రావు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బారావు, కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు తుంగల కన్నారావు, సీనియర్ నాయకులు శీలం కన్నయ్య, శీలం రాముడు. మాజీ ఎంపీటీసీ మేకల నాగేశ్వ రావు, వార్డునెంబర్ బొడ్డు కాంతమ్మ, వార్డునెంబర్ సోడేనాగేశ్వరావు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు. నాయకులు. కార్యకర్తలు. పాల్గొనడం జరిగింది.

# జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలో మల్లేష్‌కు కాంస్య పతకం

### - సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు కృష్ణాజికి ఐదవ స్థానం కైవసం
### - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోవాలో ఈనెల 14 నుండి 18 వరకు జరుగుతున్న జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో కొత్తగూడెం నేతాజీ వ్యాయామ శాలకు చెందిన వి మల్లేష్ మాస్టర్ 3 విభాగంలో 105 కేజీల కేటగిరీలో కాంస్య పతకం, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకట కృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్)కు ఐదవ స్థానం కైవసం చేసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా పోటీ చేసి సత్తా చాటినట్లు తెలిపారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మహంతి వెంకట కృష్ణాజి గతంలో జాతీయ స్థాయి పోటీలలో ఎనిమిది, తొమ్మిది స్థానాల నుంచి ఐదవ స్థానానికి రావటం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ గుగులోత్ శోభ నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పసగడ రాజేష్, ఎర్రమల సీతారామిరెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి , తదితరులు అభినందించారు.

### వైకాపాలో చేరిన
## తెదేపా నేత మురళీకృష్ణంరాజు...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అధికార తెలుగు దేశం పార్టీకి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణం రాజు ఝలక్ ఇచ్చారు. ఆయన తెలుగు దేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మురళీకృష్ణం రాజుకు జగన్ తన పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్ కు పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి, శాలువాను కప్పి జగన్ని మురళీ కృష్ణం రాజు సత్కరించారు. 2019 లో శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన కొంత కాలం పాటు వరకూ కూడా ఇదే పార్టీలో కొనసాగిన మురళీకృష్ణం రాజు నియోజకవర్గం పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ అధినాయకత్వంతో విభేదించి విసిగి వేసారి పోయి ఆ పార్టీని వీడారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో మురళీ కృష్ణం చేరారు. ఫలితంగా ఆ రాష్ట్ర కార్యదర్శి పదవిని పొందారు. అనంతరం కాలంలో అమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకుడుగా ముదునూరి మురళీ కృష్ణంరాజు వ్యవహరిస్తూ వస్తున్నారు. కాలక్రమంలో ఈ పార్టీలో కూడా కొన్ని ప్రత్యేక పరిస్థితులకు సర్దుకుపోలేక విభేదించి మళ్ళీ తిరిగి పూర్వపు తన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే తాజాగా చేరారు. ఈ చేరిక విషయంలో ఆ పార్టీ మాజీ ఉప ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ రాజ్యసభ సభ్యుడు, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యుడు, రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజకీయ మధ్యవర్తిత్వం వహించారు. తాను ఏ పార్టీలో చేరినా, రాజకీయ విలువల పట్ల విశ్వాసం గల నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు. ఓ శుభ శకునం కూడా. ప్రస్తుతం ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ శూన్యం కనిపిస్తోంది. ఈ శూన్యాన్ని మురళీకృష్ణం రాజు పూరించ గలరు. చుక్కాని లేని నావకు చుక్కాని కాగలరు. ఈ పార్టీని నడిపించ డానికి భవిష్యత్తు కాలంలో ఆయన ఓ చుక్కానిగా తనను తాను రూపుదిద్దుకోగలరు. కాగా నేటి ఆయన చేరిక కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు వై.వీ. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎస్‌సిలు అధికంగా నివసించే ప్రాంతం లో సెప్టిక్ వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఎస్‌సి సామాజికవర్గానికి చెంది న ప్రజలు గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. వీరికి ఎస్‌సిలకు చెందిన కౌన్సిలర్లు నేతల హరిబాబు, పాలిక కుసుమ, మర్రి శేషారావు మద్దతు తెలిపారు. కార్యాలయ ముట్టడి సందర్భంగా కమిషనర్ శ్రీవిద్య ఆందోళనకారులతో చర్చలు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర పథకం ద్వారా ప్లాంట్ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం జరిగిందన్నారు. దాని ఆధారంగానే చర్యలు చేపడుతున్నట్టు ఆమె చెప్పారు. అయితే ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంభందించి ప్రజాభి ప్రాయ సేకరణ ఎందుకు చేపట్టలేదని దళిత సంఘా ల నాయకులు నిలదీశారు. కమిషనర్ మాట్లాడుతూ తమకు అవసరమైన స్థలం కేవలం 50 సెంట్లు మాత్రమేన, ఈ ప్లాంట్ వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగదని వివరించారు. అయినా ఆందోళ కారులు ముట్టడిని కొనసాగించడంతో ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ప్రజలు ఆందోళనను తాత్కాలికంగా విరమి స్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ మాట్లాడుతూ తమ ప్రాంతంలో సెప్టిక్ వ్యర్థాల శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేయవద్దని బుధవారం నాడు కమిషనర్‌కు వినతిపత్రం అందించామని అన్నారు. అయితే గురువారం మున్సిపల్ సిబ్బంది స్థల పరిశీలన చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ ఇప్పటికే మురికి వాడలుగా ఉన్న ఎస్‌సి పేటలను పట్టణంలో ఉన్న మురికి అంతటిని తీసుకువచ్చి మరింత మురికి వాడగా మార్చడాన్ని సహించమని అన్నారు. ఈ ఆందోళనలో దళిత సంఘాల నాయకులు పి.ప్రసాద్, జి.సత్యనారాయణ, ఎన్.అప్పారావు, బి.సత్యనా రాయణ, కుమార్, సంజరు పాల్గొన్నారు.



## కొమరం భీంకు ఆదివాసి నాయకుల ఘన నివాళి



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కొమరం భీం 84వ వర్ధంతి సందర్భం గా ఘనంగా నివాళులర్పించామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరంలో కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా ముందుగా నివాళులర్పించామన్నారు. కొమరం భీం ఆనాడు జల్ జంగిల్ జమీన్ నినాదంతో అమాయక ఆదివాసీలను చైతన్య పరిచి ఆదివాసీల స్వయంపాలనే లక్ష్యంగా పోరాటం సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళ బొజ్జి రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణరెడ్డి, గిరిజన వర్ధిక సంస్థ ప్రెసిడెంట్ కుంజం చిన్నారావు,బీజేపీ దేవిపట్నం మండల మాజీ అధ్యక్షుడు కుంజం ముత్యాలరావు దొర,సుంకం సూరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై ప్రయాణం..నరకప్రాయం

**పెరవలి, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక బిఎస్ పి పార్టీ కార్యాలయంలో నియోజవర్గ బీఎస్పీ పార్టీ కన్వీనర్ వెన్నపు సుధాకర్ విలేకరులతో మాట్లాడుతూ నిడదవోలు-నర్సాపురం మెయిన్ రోడ్ పెరవలి నుండి సమిశ్ర గూడెం వరకు భారీ వర్షాలకు రోడ్డు గోతులమయమైంది. కానూరు, ఉసులుమర్రు తదితర గ్రామాల పరిధిలో రోడ్డు పూర్తిగా భారీ గోతులు ఏర్పడటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంత్రి దుర్గేష్ నిరంతరం ఈ రహదారి గుండా అధికార కార్యక్రమాలకు పాల్గొంటున్నా.. రోడ్డు పరిస్థితిని చూసి స్పందించి మరమతులు చేయించాలని కోరారు.



## పేదల బియ్యం పక్కదారి పడుతుంటే
# ప్రభుత్వం ఏం చేస్తుంది..?

- లబ్ధిదారులకు బియ్యం అందేలా చర్యలు చేపట్టాలి
- చౌక ధర దుకాణాల విషయమై ప్రశ్నించిన బాలేపల్లి మురళీధర్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి పాలనలో పేదలకు అందాల్సిన చౌకధర దుకాణాల సరుకులు పక్కదారి పట్టాయని ఉద్యమాలు చేసిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో టన్నుల కొద్దీ బియ్యం అక్రమంగా వైసిపి నాయకులు విదేశాలకు కాకినాడ పోర్ట్ ద్వారా తరలించారని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధారలతో సహా పట్టుకుని కేసులు పెట్టినప్పటికీ అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమయ్యారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఉపయోగపడాల్సిన బియ్యంను అక్రమ మార్గాల ద్వారా రైస్ మిల్లులకు చేర్చి దళారీలు కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి పేదల పొట్ట కొడుతున్న ఈ లింక్ సిస్టమ్ ను నిర్వీర్యం చేసి చౌక ధర దుకాణాల ద్వారా పేద లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆహారాన్ని వృధా చేయకండి..
# అందరికీ అందేల చూడాలి

- సంస్థ కార్యదర్శి, తాతపూడి జయశ్రీ
- బ్రైట్ స్వచ్ఛంధ సేవా కార్యాలయంలో ప్రపంచ ఆహార దినోత్సవం







**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక కొంతమూరు గ్రామంలో గల బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని బ్రైట్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహార వృధా అరికట్టడం యొక్క ఆవశ్యకత అని అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ ఆహారాన్ని వృధా చేయకుండా అందరికీ అందెల చూడాలని, ఆహార విలువను తెలుసుకోవాలని సూచించారు. పౌష్టికాహార లోపం వలన ప్రతి ఏడాది వేలాది పిల్లలు చనిపోతున్నారని ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, అనంతరం ఆమె సంస్థ ప్రతినిధులతో కలిసి పేద అనాధ పిల్లలకు చోడిపిండి పల్లీలు బెల్లం శనగలు సేమ్యా వంటి పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం యూ.డి.సి విశ్రాంతి ఉద్యోగి ఎం.చంద్రశేఖర్ ఆర్థిక సహాయంతో కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఏ ఉదయ్ కిరణ్,వై.ఆర్.జి ఆర్గనైజేషన్ స్పెసిలిటేటర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## బరకాల కోసం రైతుల నిరీక్షణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతినిధి అకాల వర్షాలు, తుపానుల సమయంలో పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులకు కావల్సిన టార్పాలిన్ల పంపిణీకి మంగళం పలకటంతో రైతన్నలు అవస్థలు పడుతున్నారు. వరి నూర్పిడి చేసిన తరువాత ధాన్యం ఆరబెట్టే క్రమంలో వర్షాలకు, మంచు వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు వాడతారు. ప్రధానంగా పంట దిగుబడులు చేతికొచ్చే దశలో తుపానులు, వర్షాలు కురిస్తే టార్పాలిన్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. 50 శాతం రాయితీపై రైతులకు గత ప్రభుత్వాలు పంపిణీ చేసేవి. గత ఐదేళ్లుగా పంపిణీ జరగలేదు. పంటలకు సోకే తెగుళ్లు, పురుగు మందుల నివారణకు రసాయనాలు పిచికారీ చేసే యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ఇదే దుస్థితి ఏర్పడింది. దీంతో జిల్లాలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక భారం తప్పడం లేదు. దీంతో బహిరంగ మార్కెట్‌లో అధిక ధర చెల్లించి కొనుగోలు చేయవలసి వస్తోందని రైతులు వాపోతున్నారు. నాలుగున్నరేళ్ల కిందట వరకు రాయితీపై టార్పాలిన్లు (పరదాలు) రైతులకు అందించేది. ఒక్కో రైతుకు రెండేసి టార్పాలిన్లు ఇవ్వడంతో వాటిని వినియోగించుకునేవారు.

## డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి : శ్రీనివాస్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా వివోఏలు తీర్చిదిద్దాలని ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం కోరుకొండ వెలుగు ఏపిఎం కార్యాలయంలో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తుందని, మండలంలోని వివోఏలు స్వయం సహాయ సంఘం మహిళలకు పారిశ్రామిక విధానంపై అవగాహన కల్పించి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది బాధ్యత వివోఏలు తమ భుజస్కందాలపై వేసుకోవాలన్నారు. మహిళను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం వివిధ బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంపై ఉత్సాహం చూపిస్తున్న మహిళలకు విధి విధానాలు తెలియజేస్తూ, రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా నిలదొక్కుకొని రుణాలు సకాలంలో చెల్లించే విధంగా వివోఏలు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్ సీనియర్ అకౌంటెంట్ మాధవి, ఏపీఎం ఏ సూరమ్మ, ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, వివోఏలు, ఎమ్మెస్ అకౌంట్స్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నా కుటుంబంపై దాడి చెయ్యడం సమంజసమా..

- నగదు వసూలు చెయ్యాలంటే ఇతర మార్గాలు ఆశ్రయించాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వైయస్ఆర్సీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎన్.వి. శ్రీనివాస్ మాట్లాడుతూ దురదృష్టకరమైన సంఘటనపై వివరణ కోసమే మీడియా ముందుకు వచ్చాను. విజయవాడలో ఫైనాన్స్ కంపెనీ ద్యార మా బాబు మేము తీసుకున్న నగదు విషయంలో ఇప్పించిన ఆమె నగదు అడిగిన ప్రతీసారి వారితో మర్యాదగానే వ్యవహరించాను. 25 ఏళ్ళ రాజకీయ జీవితంలో నాపై ఒక్క మచ్చ కూడా లేదు. మూడుసార్లు వాళ్ళకి 50 వేలు ఇచ్చాను, వాళ్ళు ఎటువంటి రసీదు ఇవ్వలేదు. అల్లరి చెయ్యాలని దౌర్జన్యంగా ఇంట్లోకి డోర్ తోసుకుని లోపలకి వచ్చారు. కావ్య శ్రీ, నాగరాజు కాలర్ పట్టుకుని నాపై దాడి చేసారు,పథకం ప్రకారం మద్యం సేవించి ఉద్దేశ పూర్వకంగా వారు నాపై దాడి చేసారు. అప్పు తీసుకుంటే కోర్టు లేదా పలు ఇతర మార్గాలు ద్వారా వసూలు చేసుకోవాలి. ఇలా మా ఇంటి పై దాడి చెయ్యడం సమంజసమేనా,టిడిపి నాయకులు ప్రోద్భలంతోనే ఇదంతా చేసారు. దౌర్జన్యంగా చెయ్యాలని టిడిపి నాయకులు చెప్పడం వల్లనే నాపై దాడి చేసారు. మాజీ ఎంపీ భరత్ త్వరగా నగదు చెల్లించాలని గతంలో చెప్పారు. అపార్ట్మెంట్‌లో సీసీ కెమెరాలు లేకపోవడం నా దౌర్భాగ్యం, రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి వాటి పై దృష్టి పెట్టి. మాజీ ఎంపీ భరత్ ను టార్గెట్ చేసే రాజకీయాలు టిడిపి మానుకోవాలి అని శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో వైకాపా నాయకులు నక్కా నగేష్,బిల్డర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.



## 20న రాజమండ్రిలో స్వరప్రభంజనం

- వర్ధమాన గాయనీమణి కోరుకొండ ప్రభచే 116 పాటల సినీ సంగీత విభావరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోగ్గాడు శోభన్ బాబు కల్చరల్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో "స్వర ప్రభంజనం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు దొండపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. గతంలో 50 పాటలు పాడి అర్ధశత గానప్రభ,75సినీ గీతాలు పాడి వజ్రామృత గానప్రభ బిరుదు పొందిన వర్ధమాన గాయనీమణి కొరుకొండ ప్రభచే 116 పాటలతో సినీ సంగీత విభావరి జరుగుతుందని పేర్కొన్నారు.

అలాగే పలువురు గాయనీ గాయకులు షేక్ మదరషా అలి,మల్లాది రాజేశ్వరరావు, బి.హెచ్.రామకృష్ణ, బోడపాటి శ్రీనివాస్,కొలుసు వెంకటేశ్వర రావు, ఎస్.ఎం.ఆర్.కిషోర్,చిర్ల నవీన్, కృష్ణవేణి,భారతి, సూర్యకుమారి, లక్ష్మి,శ్రీదేవి పాల్గొంటారని వివరించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో అల్లు బాబి, డాక్టర్ కంటే వీరన్న చౌదరి,లయన్ గుబ్బల రాంబాబు, బళ్ళ శ్రీనివాసరావు, జి.వి.రమణ,పతివాడ రామరాజు, పి.వి.ఎస్. కృష్ణారావు, యరక కొండబాబు పాల్గొంటారని దొండపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. సంగీత ప్రియులంతా హాజరు కావాలని కోరారు.

# జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2లో తరుణ్, శ్రియాశరణ్ సందడి..

- ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీతెలుగులో !

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికి గానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సును ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు,జీతెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా,రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ శనివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్,వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చింది. యాంకర్వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహంనింపింది. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది.




శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచిన సన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారు. తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయి. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ,సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్టాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి!

# వాల్మీకి వంటి ఋషులను స్మరించుకోవటం హిందూ ధర్మం లక్ష్యం


- ప్రసంగ తరంగిణి సాహిత్య సంస్థ నేతృత్వంలో ఆదిత్యలో వాల్మీకి జయంతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకనున్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతి సందర్భంగా ప్రసంగ తరంగిణి సాహిత్య సంస్థ 243వ సాహిత్య సభ నిర్వహించింది. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఈ సభకు ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి మరియు తెలుగు హెచ్. ఓ .డి.డాక్టర్ బి.హెచ్.వి రమాదేవి ఈ సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి మహాగణపతిం భజరే ప్రార్ధన గీతంతో కార్యక్రమం మొదలైంది. ఎస్.కె.ఆర్ గవర్నమెంట్ కళాశాలకు చెందిన డాక్టర్ ప్రభల శ్రీవల్లి, ఎం.ఏ,పి. హెచ్.డి.సంస్కృత శాఖాధిపతి వాల్మీకి కవిత్వ సౌందర్యం" అనే అంశంపై ప్రసంగించారు. వాల్మీకి జయంతి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది అని ఆమె చెప్పారు. భగవంతుడు సహకారంతో అయినా నిరాకారంతో అయినా మనకు శక్తినిచ్చే రక్షించేవాడు అని దైవిక శక్తుల అవసరం మనకు ఎంతో ఉందని ఆమె మనకు యజ్ఞాలు ఐదు రకాల అని దైవ యజ్ఞం.. పూజ పునస్కారాలతో ఉంటుందని రెండు పితృ యజ్ఞం చనిపోయిన వారిని అర్చించి సంతృప్తి పరిచయ యజ్ఞం అని మూడు మనుష్య యజ్ఞం అని మనకు అన్న వస్త్రాలు లోటు లేకుండా ఉండాలంటే దానధర్మాలు చేయాలని, నాలుగు పూత యజ్ఞం పశుపక్ష్యాదులకు ఆహారం పెట్టడం ఉదాహరణకి కాకులకు చీమలకు మొదలైన వాటికి ఆహారం పెట్టడం, ఐదు ఋషి యజ్ఞం మనకు ఆర్ష ధర్మంతో జ్ఞానాన్ని అందించి అది ఆచరింప చేయడానికి కారణమైన వాల్మీకి వంటి ఋషులను స్మరించుకోవటం మన హిందూ ధర్మం ముఖ్య లక్షణం అని ఆమె వాల్మీకి మహర్షి లౌకిక సంస్కృత సాహిత్యంలో వాల్మీకి



రామాయణాన్ని అద్భుతంగా విలువలతో రాశాడని అది మొట్ట మొదటి గ్రంథమని శ్రీమద్రామాయణం ను ఆదికావ్యంగా వాల్మీకి నాధికవిగా మరించుకోవడం జరుగుతుందని చెప్పారు . మధురమైన పనితులు ఉన్నట్టు మార్గదర్శనం చేసేది వస్తూ శైలి వర్ణన విషయంలో రామాయణమే మార్గదర్శిని తెలియజేశారు వందల వేల సంవత్సరాల క్రితం నాడే రాసిన ఒక శాశ్వతమైన గ్రంథమని ఈ లోకంలో జీవనదులు కులపర్వతాలు ఉన్నంతవరకు ఈ కావ్యం నిలిచిపోతుందని తెలిపారు. రామ అంటేనే అందమైన స్త్రీ అని భౌతిక ఆధ్యాత్మిక సౌందర్య ఆదర్శ భూతురాలు సీతని, గొప్ప ధైర్యశాలిగా ఆమెను వర్ణించారు వేదాల యొక్క సారాంశాన్ని రామాయణంలో పెట్టినట్లు ధర్మం చర సత్యం వద అనే విషయాలను వాక్చుచ్చారు. తండ్రికి అసత్య దోషం అంటకూడదనీ, తండ్రి మాట దాల్చి తనయునిగా తన కర్తవ్యాన్ని రాముడు నిర్వర్తించాడని, ఒక శక్తివంతమైన మహా పతివ్రతగా మితభాష స్మిత భాష అయిన సీత భర్తకు తగ్గ ఎల్లాలని ఈ రామాయణంలో వ్యక్తిత్వ వికాసం ఎంతో ఉన్నదని ఇంకా మారిచుని కథ,త్రిజటా స్వప్నం వంట అనేక కథలను తెలియజేశారు. రాముడు పూర్వభాషియనీ ,మనంకూడా పెద్దల పట్ల వినయంతో ఉండి,మనమే ముందు మాట్లాడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సత్యం మాట్లాడాలని సత్యం కూడా అప్రియమైనదైతే మాట్లాడకూడదని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. మహాకావ్యాలు ఎప్పుడు మంచిని బోధిస్తాయని వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను కలిగిస్తాయని ఈ సందర్భంగా ఆదిత్య తెలుగు ఉపాధ్యాయిని డాక్టర్ బి హెచ్ వి రమాదేవి మాట్లాడుతూ ఈ ప్రసంగం విజ్ఞానంతో కూడినది అని "అచట పుట్టిన చిగురు కొమ్మయినచేవ"భర్త లేని స్త్రీకి విలువ లేదని నేడు భర్తను ఎదిరించి స్త్రీలు సర్దుకుపోయే తత్వం లేకుండా తమ కాపురాలను పోగొట్టుకుంటున్నారని ఈ సందర్భంగా శ్రీవల్లి చెప్పిన విషయాలనుఉటంకిస్తూ స్త్రీవాదానికి మహిళా సాధికారికతకు తేడా తెలియడం లేదని, మహిళా సాధికారికంటే అణచివేతని ఎదుర్కోవడం స్వయం నిర్ణయాధికారం కలిగి ఉండడం అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఇప్పటికి ఐదు ప్రసంగాలు డాక్టర్ శ్రీ వల్లి ఇచ్చారని, ప్రభల సుబ్రహ్మణ్య శర్మ గారి కూతురుగా ఆమె వేదికను సుసంపన్నం చేశారని, రామాయణం లో ఎన్నో విషయాలను చిన్నారులకు బోధించడం మొదవహం అని ఆమె శ్లాఘించారు. నేడు చిన్నచిన్న కారణాల వల్లనే విడిపోతున్నారని ఆమె ఆవేదన చెందారు. డా. శ్రీవల్లిని పూలమాలల తో చీరతో శాలువాలతో సత్కరించారు. అధ్యక్షులైన డాక్టర్ బి హెచ్.వి రమాదేవిని పూలమాల వేసి వక్త సేవతో సత్కరించారు. ఈ సత్కారానికి ప్రధాన కారకులు బ్రహ్మశ్రీ కోట్ల సుబ్రహ్మణ్యశర్మ కావడం విశేషం. వారు కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్కిన రామమనోహర్, ఎం.బి.బి.ఎస్ ఎఫ్. సి..జి.పి రాజమండ్రి డయాగ్నస్టిక్ లేబరేటరీ ప్రకాష్ నగర్,బత్తుల సాయిబాబు ఎం.ఏ. కార్యదర్శి,డాక్టర్ కాల్నాథ పట్ల సత్యనారాయణమూర్తి ఎంపీహెచ్డీ వ్యవస్థాపకులుగా ఉన్నారు. జనగణమన తో కార్యక్రమం ముగిసింది.

## చిలిపిగా మృణాల్ గ్లామర్ మెరుపులు..



టాలీవుడ్ అందాల తార మృణాల్ ఠాకూర్ ఎలాంటి డ్రెస్ వేసినా కూడా ఆ డ్రెస్సుకే అందం వస్తుంది. ఆ తరహాలో అమ్మడు స్టిల్స్ ఇస్తుంటుంది. ఇక ఇటీవల విడుదల చేసిన ఫోటోషూట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన కాఫీ టైమ్ గురించి చెబుతూ ఒక క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫోటోలు నెటిజన్లని ఆకట్టుకుంటున్నాయి. తన శైలి, హావభావాలు, నవ్వు, బాడీ లాంగ్వేజ్ తో కట్టిపడేస్తున్న మృణాల్ ఠాకూర్, ఫోటోషూట్‌లో చక్కగా మెరిసిపోతోంది. మూడు భాషల్లోనూ మొదట అట్టర్ ఫ్లాప్ ఈ ఫోటోలో మృణాల్ ఠాకూర్ తాను చదివే పుస్తకాన్ని చేతిలో పట్టుకొని, అందమైన జ్యువెలరీని ధరించి కనిపిస్తోంది. గౌరీ అండ్ నైనిక డిజైన్ చేసిన డ్రెస్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేస్తోంది. అంతేకాకుండా, ఈ ఫోటోషూట్‌లో ఆమె చేతిలో టీ కప్పుతో ఉన్న పోజ్ కూడా కాఫీ బ్రేక్ యొక్క సింప్లిసిటీని ప్రతిబింబిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్ మరియు హెయిర్ స్టైలిస్ట్ దీపాలీ దీటా ఈ లుక్‌లో ఆమెను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ ఫోటోల్లో మృణాల్ ఠాకూర్, క్లాసిక్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పాజిటివ్ ఎక్స్‌ప్రెషన్ నెటిజన్ల నుంచి ఫుల్ మార్క్స్ తెచ్చుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు 5 లక్షల 18 వేలకుపైగా లైకులు పొందాయి. మృణాల్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుంది. ఇక తన అభిమానులకు ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ఎలా కనెక్ట్ అవుతుందో ఈ ఫోటోలు నిరూపిస్తున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ టాలీవుడ్, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. గతంలో 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, ఇప్పుడు మరికొన్ని కంటెంట్ ఉన్న సినిమాలను లైన్ లో పెట్టింది. అలాగే తమిళంతో కూడా ఒక రెండు సినిమాలు చేయబోతోంది. మరి ఆ సినిమాలు అమ్మడికి ఎలాంటి క్రేజ్ తీసుకు వస్తాయో చూడాలి.

# సినీ వాయిస్

## వింటర్ స్టైల్‌లో అదరగొట్టిన నేషనల్ క్రష్!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియాలో తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తూ ఉంటుంది. రీసెంట్ గా ఆమె చేసిన ఫోటోషూట్ మరోసారి అందర్నీ ఆకట్టుకుంది. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో Onitsuka Tiger Autumn Winter 2024 కలెక్షన్‌ను ప్రదర్శిస్తూ కొన్ని అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేసింది. ఈ ఫోటోలలో రష్మిక నగర వాతావరణంలో వింటర్ వేర్‌ను సరిగ్గా ప్రదర్శిస్తూ స్టన్నింగ్ లుక్స్ లో కనిపిస్తోంది. ఫోటోషూట్‌లో భాగంగా, రష్మిక టాప్ నాట్ లో జుట్టు సర్దుకుని, చలికాలం ఫ్యాషన్ అవుట్‌ఫిట్స్‌లో దర్శనమిచ్చింది. ఒక ఫోటోలో బ్లాక్ జాకెట్ ధరించి, ఆకర్షణీయమైన పోజ్ లో నిలబడిన రష్మిక ఆ లుక్‌కి మరో సొగసును తీసుకొచ్చింది. మరో ఫోటోలో ఆమె పర్ఫెక్ట్ టోన్ మేకప్‌తో సహజత్వం కనబరిచింది. రష్మిక తన ఫ్యాషన్ సెన్స్‌తో మామూలుగా ఉండదు అని మరోసారి ప్రూవ్ చేసింది. రష్మిక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె చేతి నిండా పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్‌లో విక్కీ కౌశల్ సరసన 'చావా' సినిమాలో నటిస్తోంది. అదే విధంగా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' అనే సినిమాతో బిజీగా ఉంది. వీటితో పాటు 'గర్ల్‌ఫ్రెండ్' మూవీలో దీక్షిత్ శెట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఇవి కాకుండా, టాలీవుడ్‌లో అద్భుతమైన విజయం సాధించిన 'పుష్ప' సీక్వెల్ 'పుష్ప 2' లో శ్రీవల్లిగా రష్మిక మరోసారి అలరించనుంది. రష్మిక కెరీర్‌లో మొదటగా కన్నడ సినిమాలతో నటన మొదలుపెట్టినా, తెలుగులో ఆమెకు వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. 'గీత గోవిందం,' 'సరిలేరు నీకెవ్వరు' వంటి సినిమాలతో ఆమె టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారింది. ఇప్పుడు నార్త్ ఇండియా వరకు తన సత్తా చాటుకుంటూ పాన్ ఇండియా స్టార్‌గా ఎదుగుతోంది. రష్మిక అందం, అభినయం మాత్రమే కాదు, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా ప్రతిసారీ హైలైట్ అవుతూ ఉంటుంది.

## కుమార్తె కోసం హంతకుడిగానే మారుతున్నాడా?



సుహానాఖాన్ తెరంగేట్రం కోసం తండ్రి షారుక్ ఖాన్ ఎంతగా శ్రమిస్తున్నాడో చెప్పాల్సిన పనిలేదు. అన్ని పనులు తానే దగ్గరుండి చూసుకుంటున్నారు. స్టోరీ, నటీనటులు, టెక్నీషియన్లు ఇలా సినిమాకి అవసరమైన వారందర్నీ తానే దగ్గరుండి ఎంపిక చేస్తున్నారు. చివరికి తన స్టార్ డమ్ ని సైతం పక్కనబెట్టి కుమార్తె కోసం ఈ సినిమాలో తాను ఓ భాగమవుతున్నారు. ఇప్పటికే దర్శకుడిగా సుజోయ్ ఘోష్ ని ఫైనల్ చేసారు. బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్ ని విలన్ గా తీసుకున్నారు. ఇంత వరకూ అభిషేక్ బచ్చన్ ఏ సినిమాలో విలన్ గా నటించలేదు. తొలిసారి షారుక్ ఖాన్ కోరడంతో? మాట కాదనలేక విలన్ అవతారం ఎత్తుతున్నాడు. మరో కీలక పాత్ర కోసం ముంజ్యా ఫేమ్ అభయ్ వర్మ ఎంపికయ్యాడు. మ్యూజిక్ సంచలనం అనిరుధ్ ని సంగీత దర్శకుడిగా ఎంపిక చేసారు. ఇవన్నీ షారుక్ ఖాన్ చేతుల మీదగా జరిగినవే. ఇక ఇదే సినిమాలో షారుక్ నటిస్తున్నాడు. ఇప్పటికే అతడు కుమార్తెకు గురువు పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారంలోకి వచ్చింది. ఆ తర్వాత కేవలం గెస్ట్ రోల్ మాత్రమే పోషిస్తున్నాడన్నారు. తాజాగా ఆ రెండు పాత్రలు కాక సినిమాలో హంతకుడి పాత్రలో కనిపిస్తాడు? అని కొత్త ప్రచారం మొదలైంది. హంతకుడు అంటే మర్డర్ చేసిన తర్వాత మళ్లీ కనిపించకపోవడం కాదు. సినిమా మొత్తం ఆ పాత్ర ఉంటుందని...అవసరమైన అన్ని సన్నివేశాల్లో ఆ పాత్ర ఉంటుందని అంటున్నారు. మరి సల్మాన్ ఖాన్ గురువా? అతిధా? విలనా? హంతకుడా? అన్నది నిర్ధారణ కావాల్సి ఉంది. జనవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లుందీ చిత్రం. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి సిద్ధార్థ్ ఆనంద్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# క్రీడావాయిస్

## టీమ్ ఇండియా స్టార్లపై దారుణ ట్రోలింగ్



సొంతగడ్డపై రెండు ఓవర్లలో చేసినన్ని పరుగులు కూడా జట్టంతా చేయలేదు.. కనీసం ఒక్కరైనా కుదురుగా క్రీజులో నిలవ లేదు.. ప్రధాన బ్యాట్స్ మెన్ ముగ్గురు డకౌట్.. మొత్తం 46కే ఆలౌట్.. దీంతో టీమ్ ఇండియాపై సోషల్ మీడియాలో దారుణమైన ట్రోలింగ్ నడుస్తోంది. మరీ ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిలను అభిమానులు టార్గెట్ చేసుకున్నారు. ఇప్పటికే 35 ఏళ్లు పైబడిన వీరు ఇక మీదట టెస్టుల్లోనూ తప్పుకోవాలని సూచిస్తున్నారు. జూన్ లో జరిగిన టి20 ప్రపంచ కప్ గెలచుకున్న అనంతరం రోహిత్, కోహ్లి పొట్టి ఫార్మాట్ కు వీడ్కోలు పలకడాన్ని సూచిస్తూ.. అభిమానులు ఎద్దేవా చేస్తున్నారు. వీరిద్దరూ ఎలా టార్గెట్ అయ్యారంటే..? కివీస్ తో జరుగుతున్న తొలి టెస్టు వేదిక బెంగళూరు. బ్యాటర్లకు స్వర్గధామం ఇక్కడి చిన్నస్వామి మైదానం పిచ్. కానీ, రోహిత్, కోహ్లి దారుణంగా విఫలమయ్యారు. దీంతోనే అభిమానులకు దొరికిపోయారు. రోహిత్ 2 పరుగులు చేయగా, 8 ఏళ్ల తర్వాత వన్ డౌన్ లో వచ్చిన కోహ్లి డకౌట్ అయ్యాడు. వర్షం పడిన వేళ బ్యాటింగా? బెంగళూరులో బుధవారమే మొదలు కావాల్సిన టెస్టు వర్షం కారణంగా గురువారం నుంచి మొదలైంది. గురువారం టాస్ నెగ్గిన రోహిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఇక్కడే పెద్ద తప్పు చేశాడు. మబ్బులు కమ్మిన వాతావరణంలో మొదట బ్యాటింగ్ చేయడం.. అందులోనూ కివీస్ కు మంచి పేసర్లుండడంతో అభిమానులు రోహిత్ ను ఆటాడుకుంటున్నారు. ఇక ఓపెనర్ గా, కెప్టెన్ గా బాధ్యతగా ఆడాల్సిన రోహిత్ వికెట్ ఇచ్చేయడంపై మండి పడుతున్నారు. దీనికిముందు బంగ్లాదేశ్ తో టెస్టులో 30 పరుగులు కూడా చేయలేదని గుర్తుచేశారు. ఇవీ ఈటెల్లాంటి కామెంట్లు.. -రోహిత్, కోహ్లి.. టి20ల్లాగే టెస్టుల్లోనూ వైదొలిగి కుర్రాళ్లకు చోటివ్వండి.. -కోహ్లిని బ్యాడ్ లక్ వెంటాడింది.. రోహిత్ ది మాత్రం దారుణమైన షాట్. -పిచ్ ఎలా ప్రవర్తిస్తున్నదో తెలియని పరిస్థితుల్లో అనవసర షాట్లు అవసరమా..? -ఇక మీ టెస్టు క్రికెట్ చాలించండి.. యువతకు మార్గం చూపించండి -పది ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీ కూడా చేయని కోహ్లి.. జట్టుకు భారం. నష్టం. ఫ్యాబ్ 4 (రూట్, స్మిత్, విలియమ్సన్, కోహ్లి) నుంచి తొలగించాల్సి ఉంటుంది. -రోహిత్ దూకుడులో తప్పులేదు. పరిస్థితులు అనుకూలించాలిగా..? పిచ్ బౌలింగ్ కు సహకరిస్తోంది.. ఓపిక పట్టాలిగా?

## వివాన్ కపూర్‌కు రజతం

దిల్లీ: ప్రతిష్ఠాత్మక ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ ఫైనల్ (%×ూాఖీ జెశీతీశ్రీ‌ం జబజూ ఖీఱఅఱశ్రీ%)లో భారత షూటర్ వివాన్ కపూర్ సత్తాచాటాడు. గురువారం అతడు పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో రెండో స్థానంలో నిలిచి పతకం సాధించాడు. అంతకుముందు మరో భారత షూటర్ అనంత్‌జిత్ సింగ్ నరుకా పురుషుల స్కీట్ విభాగంలో కాంస్యం దక్కించుకున్నాడు. దీంతో ఈ టోర్నమెంట్‌లో భారత్ పతకాల సంఖ్య నాలుగుకి చేరింది. ఫైనల్‌లో వివాన్ 44 స్కోరు చేసి రెండో స్థానంలో నిలవగా.. యింగ్ క్వి (చైనా) స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. తుర్కియేకి చెందిన టోల్గా ఎన్ టన్సర్ 35 స్కోరుతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. స్కీట్ ఫైనల్‌లో అనంత్‌జిత్ సింగ్ 43 స్కోరు సాధించి కాంస్యం అందుకున్నాడు. ఇటలీకి చెందిన తమ్మారో కసాండ్రో (ఇటలీ) 57 స్కోరుతో స్వర్ణం, గాబ్రియెల్ రోసెట్టి 56 స్కోరుతో రజత పతకాలను సొంతం చేసుకున్నారు. మంగళవారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో సోనమ్ మస్కర్ రజతం గెలుచుకోగా, బుధవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో అఖిల్ షెరాన్ కాంస్యం సాధించాడు.పారిస్ ఒలింపిక్స్‌లో స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అనంత్‌జిత్ సింగ్ నరుకా, మహేశ్వరి చౌహాన్ కాంస్య పతక పోరులో చైనా చేతిలో ఓడి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నారు.



## 20 కోట్లు.. ఐపీఎల్ వేలంలో టీమిండియా సూపర్ స్టార్ రేటు ఇది!



ఇప్పటివరకు టైటిల్ కొట్టని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సహా ఏ జట్టూ రోహిత్ ను విడిచిపెట్టదు. లక్నో, ఢిల్లీ కూడా రోహిత్ పై గట్టిగా కన్నేశాయట. దీంతో అతడికి రూ.20 కోట్ల రేటు దక్కుతుందని అంటున్నాడు అశ్విన్. గత సీజన్ వరకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఓ ఆటగాడికి రూ.20 కోట్లు పెడతారా...? అనే సందే హాలుండేవి. కానీ, నిరుడు జరిగిన మినీ వేలంలో అవన్నీ పటాపంచలయ్యాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కు రూ.20 కోట్లు ఇచ్చి కెప్టెన్ ను చేయగా.. తానేమీ తక్కువ తినలేదంటూ కోల్ కతా నైట్ రైడర్స్ రూ.25 కోట్ల వరకు పెట్టి ఆస్ట్రేలియాకే చెందిన స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ ను సొంతం చేసుకుంది. మరి భారతీయ ఆటగాళ్లలో ఎవరికీ ఇంత ధర దక్కదా?.. అతడికే ఆ రేటు.. మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ లోనూ కెరీర్ చివరకు వచ్చేశాడు. విరాట్ కోహ్లి టి20 ఫార్మాట్ జోష్ తగ్గింది.. యశస్వి జైశ్వాల్, శుభ్ మన్ గిల్, రిషభ్ పంత్ ఇంకా రూ.20 కోట్ల స్థాయికి రాలేదు. మరి భారత క్రికెటర్లలో రూ.20 కోట్లు ఐపీఎల్ రేటు పొందగలది ఎవరు..? ఈ ప్రశ్నకు స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సమాధానం చెప్పాడు. కాగా, ఐపీఎల్ 2025 మెగా వేలం వచ్చే నెలలో జరగనుంది. ఒక్కో ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టు కునేందుకు బీసీసీఐ అనుమతిచ్చింది. ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) ఆప్షన్ కూడా ఇందులో ఉంది. అయితే, ఏ ఫ్రాంఛైజీ ఎవరెవరిని రిటైన్ చేసు కుంటుంది?, ఎవరిని మెగా వేలానికి వదిలేస్తుంది? అనేది తేలాల్సి ఉంది. ముంబైకి అత్యధికంగా ఐదు టైటిళ్లు అందించిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను గత సీజన్ లో అవమానకరంగా తప్పించారనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో అందరి చూపూ ఇప్పుడు రోహిత్ వైపే ఉంది. టి20 ప్రపంచ కప్ చాంపియన్ రోహిత్ సారథ్యంలో నిరుడు వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో ఓడినా ఈ ఏడాది టి20 ప్రపంచ కప్ గెలుచుకుంది టీమ్ ఇండియా. ఇప్పటికీ రోహిత్ లో దూకుడు ఏమాత్రం తగ్గలేదు. టెస్టుల్లోనూ టి20 తరహాలో ఆడుతున్నాడు. పైగా ముంబై ఈ ఏడాది అతడిని వేలానికి వదిలేస్తుందనే టాక్ నడుస్తోంది. అదే జరిగితే వేలంలో హిట్ మ్యాన్ పేరు నమోదు చేసుకుంటాడు. 13 ఏళ్ల అనుబంధాన్ని వీడి ముంబైకి బైబై చెప్పడం ఖాయం. రోహిత్ ఆడేది ఆ జట్టుకే..? రోహిత్ శర్మను వేలంలో వెర్రిగా వెంటపడి కొంటారనడంలో సందేహం లేదు. ఇప్పటివరకు టైటిల్ కొట్టని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సహా ఏ జట్టూ రోహిత్ ను విడిచిపెట్టదు. లక్నో, ఢిల్లీ కూడా రోహిత్ పై గట్టిగా కన్నేశాయట. దీంతో అతడికి రూ.20 కోట్ల రేటు దక్కుతుందని అంటున్నాడు అశ్విన్. వాస్తవానికి రోహిత్ కు ఇంతకుమించి దక్కినా ఆశ్చర్యం లేదు. రూ.25 కోట్లు పైగా వెచ్చించినా ఆశ్చర్యం లేదు.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడావాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmanagaruveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com